


8205





అమరావతి స్తూపము – ప్రాకారం



ఫోన్ : 4406
సంచిక 4

టెలిగ్రామ్: హిందీసంఘ
సంపుటి 3

స్రవంతి

సాహిత్య మాసపత్రిక

జూలై 1958

సంపాదకులు
వేమూరి ఆంజనేయశర్మ
సి. నారాయణరెడ్డి

హైద్రాబాదు హిందీ ప్రచార సంఘము
327, రెసిడెన్సీ రోడ్డు — హైద్రాబాదు.

సంవత్సర చందా
రు. 3-0-0

విడిప్రతి
రు. 0-4-0

Recommended for use in all the public libraries and school libraries by the Director of Public Libraries, Andhra State, Madras, vide. Proceedings Dis. No. 30/55 dated 6th January 1955.

ఈ సంచికలో

సంపాదకీయము :

సంస్కృతభాషా ప్రచారము

'జనని సమస్తభాషలకు సంస్కృతభాష.' ఇది భాషావేత్తలలో అధికసంఖ్యాకులు ఆమోదించిన పరమసత్యము. దేశభాషా సారస్వతాలపై సంస్కృత ప్రభావాన్ని ఎవరూ కాదనలేరు. శ్రుతి, స్మృతి, పురాణ, ఇతిహాస కావ్యాదులు శాఖోపశాఖలుగా విస్తరిల్లిన సురభాషా తరువున పూచిన సురభి కుసుమములు. వివిధ శాస్త్రీయ విషయములకు సంస్కృత వాఙ్మయము కాణాచి. వ్యాస, వాల్మీకి, కాళిదాసాది సంస్కృత కవీంద్రులు ప్రపంచ సాహిత్య గగనంలో అజరామరంగా వెలుగుతున్న ధ్రువతారలు. ఒకనాడు భారతదేశంలో సంస్కృతమే ప్రజాభాష.

కాలచక్రం అనంతంగా పరిభ్రమించింది. భారతదేశం దాస్య శృంఖలాబద్ధమైంది. తత్ఫలితంగా గీర్వాణభాషపై దేశీయులకే ఆదరం లేకుండాపోయింది. కాల మహాప్రవాహం మరొక ప్రక్క దొరలింది. భారత దేశం పారతంత్ర్యం పటాపంచలై స్వాతంత్ర్య సురభిళమైంది. క్రమంగా దేవభాషపై, దేశభాషలపై ప్రజల దృష్టి ప్రసారితమైంది. సంస్కృతభాషా వ్యాప్తికై ప్రయత్నాలు ప్రారంభమైనవి. ఇది అత్యంతము ప్రశంసనీయమైన విషయము.

ఆంధ్రదేశంలో విశ్వవిద్యాలయాలు ఇంకా వివిధ సంస్థలు సంస్కృత భాషా ప్రచారానికి నడుముకట్టినవి. వీటిలో తిరుపతి దేవస్థానంవారి కృషి ప్రత్యేకంగా పేర్కొనదగినది.

ఇటీవలే తిరుపతి దేవస్థానంవారి కృషిఫలితంగా హైదరాబాదులో సంస్కృత కళాశాల ప్రారంభింపబడినది. రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్‌గారు ఆ కళాశాలకు శంకుస్థాపన చేసినారు. దేశమందంతటా సంస్కృతభాషా వ్యాప్తి విరివిగా జరుగగలదని విశ్వసిస్తున్నాము.

పుస్తక సమీక్ష :

ప్రేమకోసం (సాంఘిక నవల)

కనకమేడల విజ్ఞానసాహితి,
టి. నగర్ మద్రాసు-17.

వెల : రూపాయి

చక్కని ఇతివృత్తంతోనూ, మంచి పాత్రపోషణతోనూ రచింపబడింది ఈ నవల. అక్కడక్కడ పాత్రల మనస్తత్వంలో కలిగే మార్పులను చిత్రించారు రచయిత. వదినయైన మాలతికి మరిది రాంబాబుపై గల వాత్సల్యం చక్కగా నిరూపించబడింది. కాని భర్త ఇంట్లోకి రావద్దన్నంత మాత్రాన మాలతి ఏకాఏకిన పుట్టినింటికి వెళ్లిపోవడం సమంజసంగా లేదేమొ ?

ముఖ్యంగా ఈ నవలలో మాలతిపాత్ర మంచి పద్ధతిలో చిత్రించబడింది. నవల ప్రారంభంలో తెలుగువారి సాంఘిక వాతావరణం కొంత చూపించబడింది. కథ అంతా సామాన్యమైన ధోరణిలో నడిచినా మధ్యమధ్య పాత్రల మనోభావాల నిరూపణవల్ల కొత్త చేవచేకూరింది కథకు. ఈ రచయిత తెలుగుదనం ప్రస్ఫుటించే సాంఘిక వాతావరణం కల మంచి నవలలను ముందింకా సృష్టించగలరని ఆశిస్తున్నాను.

—"వేముగంటి"



వచ్చేనెల 'స్రవంతి' హిందీప్రచార సమ్మేళన సంచికగా వెలువడుతుంది.

— సంపాదకుడు.

కవిత:

వర్షర్తువు

— శ్రీ వానమామలై వరదాచార్యులు

ఎప్పు డొక యింత ఎండ కన్పించునట్టి
మెఱపు దొంగసాని మబ్బుల మూకలలోన
సింగిణియును తానొక వంక రంగులీను
పూలరంగు గీలించె నందాలు గులుక.

మదగజాసాధ వారిద యోధ సంహతి
మార్తాండ బింబమ్ము మరుగుపుచ్చె
గగన సంగర సన్నద్ధ తటిత్కృపాణాల
సమితి కన్నులలోన సాముచేసె
నీలాద్రి శిఖర సంస్థిత వారిద శతఘ్ను
లమరు మెర్పుల గుండెలదర వైచె
శక్రచాప విముక్త శరాసారధారల
దశదిశా భాండమ్ము వణకనొర్చె

కలుష విరహయుక్త గర్వాంధకార సార
వపుస దార్ఢ్య కాదంబినీ వాహినులును
భీత దీన మానస నిశ్చిన్న భిన్న
చిత్తములు పులకింపగా చేరవచ్చె.

పగిలె చేయిజారి పడి యబ్ద ఫలకమ్ము
లనగ నిల్చె మడువులందు జలము
అద్దములను దాపినట్టి పచ్చని కోక
లారగట్టె శాద్వలాంగణములు.

హర్షాతిరేకాన వర్ష ప్రవాహమ్ము
కట్టగట్టుచు తటాకము బొనర్చు

తత్తటాకమ్ములన్ తాళపత్రములతో
నౌకలు విడుచుచు నవ్వుచుండ్రు
ఆ కట్ట క్రింద నిసుకతిన్నెని యిసుకతో
పిచ్చుక గూళ్ళు గావించుకొంద్రు
నాది యీ గూడు, నాది యీ చెరువని
కొట్లాడుకొని వాని కూల్చుకొంద్రు

కొంప మునిగెను, నా నావ కొట్టుకొంచు
పోయెనని యొక సంసారి పొక్కి యేడ్చు
లోకమంత చీకటైన సమాలోకనమ్ము
జరుపు ప్రస్తావమ్ము లట్టి పాలుపడ మానింద్రు.

ప్రజల జీవన చింతాభరము తోడ
భూమి పుట్టి [illegible] పొలములందు
ఘన [illegible] గంగా ప్రవంతి
[illegible] ఖాతమ్ముల్ [illegible] యువతి [illegible].

ఎవనికై [illegible] తత్త్వ [illegible]
స్వార్థ [illegible] సకల [illegible]
ఎవనికి [illegible] నేకాధికత్వమ్ము
మూర్ఖ [illegible] తెలియదలేక
ఎవ్వాని కలయిక [illegible]
పుణ్యకై [illegible]
ఎవని [illegible] గుండెబగులు తటాక
మెప్పు [illegible] యొగియాడు

ధన కెవడు జీవనములన్ని ధారవోసి
అంతరించుచో "సుకృతీ గతాయు" వనగ
అట్టి ఘనుడు ఘనాఖ్యతో నలర డెట్లు
వానిపై నగ్రపీఠమ్ము వైవ డెట్లు?

("పోతన" కావ్యము నుండి)

వ్యాసము :

ద్విపదలలో దివ్యకవిత

శ్రీ సి. నారాయణరెడ్డి

ఛందస్సాగరంలో ద్విపద అతిసామాన్య తరంగం. తాలోత్తాలంగా పొంగిపడిచే శార్దూల మత్తేభాల ముందు పైరగాడ్పువలె ప్రవహించే ద్విపదకు ప్రౌఢసాహిత్యంకు ఎవ్వరూ ప్రామాణికత నివ్వలేదు. పైగా "ద్విపద కావ్యంబు, ముదిలంజ, దిండిగంత" వంటి నిందాత్మకమైన నానుడులతో ద్విపదను కించపరచడానికి ప్రయత్నం జరిగింది. నిజానికి ద్విపద అచ్చమైన జాతీయచ్ఛందస్సు. జాతీయచ్ఛందస్సుకు ఆంధ్ర సాహిత్యంలో ఏనాడూ తగిన గౌరవం లభించలేదు. ఆదికవి నన్నయ వృత్తాలపై జూపిన ఆదరణ మాత్రాచ్ఛందస్సులపై అణుమాత్రమూ చూపలేదు. ద్విపదకు అపేక్షితమైన తరువోజను మాత్రము క్వాచిత్కంగా ప్రయోగించినాడు. నన్నయ ఏర్పరచిన మార్గ[illegible]మార్గాన్ని ధిక్కరించడ మంటే మాటలుకాదు. అది అంతవరకు ఆంధ్ర సాహిత్యలోకంలో సువ్యవస్థితమైంది. నన్నెచోడుడు జానుతెనుగుపై మమకారం కనబరిచినా ఛందస్సు విషయంలో నన్నయ మార్గాన్నే అనుసరించినాడు. తిక్కన యించుమించుగా ఆ బాటనే త్రొక్కినాడు. ఇలాంటి పరిస్థితిలో పాల్కురికి సోమనాథుడు జానుతెనుగు తేరిపై ద్విపదాచ్ఛందస్సును విప్లవధ్వజంగా స్వీకరించి బయలుదేరినాడు. మొదట సంప్రదాయసిద్ధంగా 'అనుభవ సారము' వృత్తాలలో నడిపినాడు. తరువాత తన వ్యక్తిత్వం నిలుపుకోవడానికి ద్విపదలో మహాకావ్య నిర్మాణంచేయాలనుకున్నాడు. 'అల్పాక్షరముల ననల్పార్థ రచన' కు ద్విపదయే ఉత్తమ సాధన మని విశ్వసించినాడు. కన్నడంలో అంతవరకే చతుష్పదులలో, షట్పదులలో మహాకావ్యాలు వెలుస్తుంటే తెలుగుకవులు వృత్తాలనుపట్టుకొని వ్రేలాడటం అతనికి రుచించలేదు. జాను తెనుగు విన్నాణాన్ని, తెలుగు పలుకుబడుల పొంకాన్ని ద్విపదలో తొడిగితేనే శోభ అనుకున్నాడు. బసవపురాణము, పండితారాధ్య చరిత్రము అనే రెండు మహాకావ్యాలు ద్విపదలో రచించినాడు. రెండుకాళ్ల ఛందస్సులో పండికావ్యాలు నిర్మించవచ్చునని నిరూపించినాడు. సోమనాథుడు చూపించిన తెన్నును బుద్ధారెడ్డి, గౌరన అనుసరించినారు. ద్విపద కవిత్వానికి పేరు ముగ్గురూ 'కవిత్రయం' వంటివారు.

ఈ ముగ్గురు కవులు ప్రజలలో తమ కావ్యాలు ప్రచారం కావించడానికి పాటకు దగ్గరిగా ఉండే ద్విపదను పరమ సాధనంగా స్వీకరించినా కేవలం ప్రచారమే పరమార్థంగా పెట్టుకొని కావ్యత్వాన్ని పలుచబడనీయలేదు. మహాకావ్య లక్షణాలను అనువైన చోటులందు అతి నిపుణంగా అమరించినారు. వీరిలో బుద్ధారెడ్డి వాల్మీకి రామాయణాన్ని కొలది మార్పులతో అనువదించినాడు. అందువలన అతని స్వతంత్ర కావ్య నిర్మాణపాటవానికి తగిన అవకాశం దొరకలేదు. సోమన, గౌరనలు మాత్రము ద్విపదలలో దివ్యకవిత నందించినారు.

1. కావ్యానికి అలౌకిక కల్పనలతో బాటు స్వభావ సిద్ధమైన వర్ణనలు కూడా సౌందర్య హేతువులే. ప్రకృతిస్థమైన అంశాలు అందరికీ కనిపిస్తవి. అందరికీకన్పించే అతి సామాన్యమైన అంశాన్నే కవియైనవాడు అందంగా చెప్పుతాడు. అలా చెప్పి ఆశ్చర్యాన్నీ, ఆనందాన్నీ కలిగిస్తాడు. సోమన బసవపురాణంలో తెలతెలవారు వేళ తొలికోడి కూతను ఇలా వర్ణిస్తాడు.

"తొలికోడి కనువిచ్చి నిలిచి మైపెంచి
జలజల రెక్కలు సడలించి నీల్గి
గ్రక్కున కాలార్చి కంఠంబు విచ్చి
ముక్కున వీకెలు చక్కొల్పి కడుపు
వెక్కించి మెడసాచి నిక్కి మిన్నూచి
కొక్కొరో కుఱ్ఱని కూయకమున్న—"

ఇంతటి నిసర్గవర్ణన—ఆంధ్రకావ్యప్రపంచంలో ఎక్కడో కాని కన్పించదు. ఈ వర్ణనలో కవి తాను స్వయంగా కల్పించినదేమీ లేదు. ఇలాంటి సందర్భాలలో కల్పన బలవంతంగా జొరిస్తే కావ్యనైసర్గికశోభకు భంగం కలుగుతుంది. కోడికూతను — ఆంధ్రకవులనేకులు అనేకరీతులలో వర్ణించినారు. ప్రకృతవాదు కూజితాలను ముద్దుగావర్ణించినవారిలో ముక్కుతిమ్మన ముందుగా నిలుస్తాడు. "వినవమ్మొకొ కృకవాకు కూజితము లుద్వేలంబులై సూరసూతనవోద్యత్ కరకుంచికా విఘటితధ్వాంతారరద్రక్రియాస్వనముల్" అని పారిజాతాపహరణంలో అంటాడు. దీనిలో గొప్ప కల్పన ఉంది. మెదటికి మంటలు వేసే కల్పన. అనూరుడు సూర్యకిరణాలనే ఓగాలతో ఒకటి అనే తలుపులను తెరుస్తుంటే వచ్చే కిరకిరధ్వనులు కోడికూతలు అనడం అపూర్వ కావ్యోల్లాసాన్ని సూచిస్తుంది. అయితేమి ? ఈ పద్యం విన్న తరువాత కోడి కూస్తున్నట్టుగా ప్రత్యక్షం కాదు. దాని కూత మనస్సులో ప్రతిధ్వనించదు. ఎందుచేతనంటే ఈవర్ణనలో నిసర్గరామణీయకము లోపించి కృత్రిమ సౌందర్య లేపనం జరిగింది. సోమన వర్ణన చదువుతుంటే కోడిపుంజు ఎదుట నిల్చొని కూస్తున్నట్లనిపిస్తుంది. "కొక్కొరో కుఱ్ఱ"ని ధ్వన్యనుకరణంతోపాటు వర్ణన ముగియగానే మనస్సులో ముద్రితమైన ఆ కోడిపుంజు ఆకృతి, ధ్వనితమైన దాని కూజితం శాశ్వతంగా నిలుస్తవి. గౌరన హరిశ్చంద్రోపాఖ్యానంలో ఇలాంటి నిసర్గ వర్ణనే చేస్తాడు. దానిలో పురవర్ణన మిలా ఉంది.

"తళతళమను పైడి తలుపులు, మించు
చెలరాల తిన్నెలు, నీలాలదోమ
నీలాలకుండాలు, నిర్మలస్ఫటిక
సాలభంజికలు, పచ్చల గవాక్షములు,
పగడంపువాకూరు, పద్మరాగముల
మొగసాలలు, వైడూర్యములమందిరములు,
సలలితశశికాంతచంద్రశాలలును,
చెలువ ముత్యంబుల వెలయు వాకిళులు
నవపుష్యరాగరత్నముల కుడ్యములు,
ప్రవిమల వజ్రసోపాన మార్గములు—"

ఇంతటితో పురవర్ణన ముగుస్తుంది. అష్టాదశవర్ణనలలో పురవర్ణన యొకటి. ప్రబంధాలలో అది యుగం మొత్తే విధంగా చేయబడింది. ప్రబంధయుగానికి గౌరన కొంచెం ముందువాడు. తాను తలచుకొంటే ఈ పట్టున పది పుటలు లాగేవాడే. కాని కథాదృష్టితో ముక్తసరిగా ముత్యాలసరాలవంటి పదగుంఫనముతో నగరవర్ణన ముగించినాడు. మొత్తం పట్టణ శోభను పది పంక్తులలో పసందుగా పట్టి చూపించినాడు.

2. ప్రతి కవీ చిత్రకారుడై యుండాలి. కొందరు కవులు కేవలం ఛాయాగ్రాహకులు గానే ఉంటారు. మహాకవి చిత్రలేఖనం, ఛాయాగ్రహణం, ఈ రెండు కళలలో చేయి తిరిగినవాడై ఉంటాడు. అలా అని కుంచయో, క్యామెరాయో చేత్తో పుచ్చుకోవాలని నేననడం లేదు. మాటలతోనే మన యెదుట బొమ్మలను కట్టాలి. వాటికి రంగులు పెట్టాలి. ఆ బొమ్మలు కదిలేవిగా ఉండాలి. కదిలించేవిగా ఉండాలి. గౌరన ఎంత గొప్ప చిత్రకారుడో చూడండి. అస్తసూర్యుడు.

"ఖపచండతాండవభ్రమణవేగమున
దివినుండి పడిన అందియయును బోలె"

ఉన్నాడట. ఎంత చక్కని కుడ్యచిత్రం (Wall painting). సరస్సును యిలాగే వర్ణిస్తాడు.

". .... చైత్ర
దర్పిత వనదేవతాకరస్ఫుటిం
దర్పణంబునుబోలె చెదరనాడుచున్న కొలను"

కళ్ళముందు సరోవరం అలా గంభీరంగా కళ్లు కదల్చకుండా కనిపిస్తున్నట్లనిపిస్తుంది. నిశ్చలంగా అద్దాన్ని కొలనుతో పోల్చడం అద్వితీయం. చంద్రమతి అగ్నిప్రవేశం చేస్తున్న ఘట్టంలో గౌరన మూడు బొమ్మలను వరుసగావేసి సరసులను ముగ్ధులను చేస్తాడు. చంద్రమతీదేవి

"చెచ్చెర రాయంచ చెంగల్వ కొలని
జొచ్చిన గతి చిచ్చుజొచ్చె. యా నడుమ
కలయబూచిన కింశుకంబులలోన
వెలవారుచున్న రాచిలుక చందమున,
ప్రబల సంధ్యారాగ పటలంబునందు
పొడగొందు క్రొన్నెల సొగబాగునను"

విలసిల్లినదట. వీటిలో చెంగల్వ కొలనిలో తేలియాడే రాజహంస ఒకబొమ్మ. మోదుగు పూలలో జొచ్చిన రాచిలుక రెండవది. సంధ్యారాగంలో తళతళ మెరిసే తరుణేందురేఖ మూడవబొమ్మ. అగ్నిజ్వాలలు చెంగల్వల వలె, మోదుగుపూలవలె, సంధ్యారాగం వలె ఉండడం, చంద్రమతీదేవి రాయంచవలె, రాచిలుకవలె, రాజరేఖ వలె ఉండడం గౌరన భావనా శక్తికి, తత్ వ్యక్తీకరణ సాధనమైన చిత్రలేఖనా చాతురికి మచ్చుతునకలు.

పైన చూపిన చిత్రాలు నిశ్చలములు. అందుకే వీటిని కుడ్య చిత్రా లన్నాను. ఇక చలన చిత్రాలు తీయడంలో గూడా గౌరన అరితేరినవాడు. హరిశ్చంద్రుడు మాతంగ కన్యలను పరిణయ మాడుటకు నిరాకరిస్తాడు. వాళ్లు తమ స్రష్టయైన విశ్వామిత్రునితో కొండెములు చెబుతారు. గౌరన క్యామెరా సవరిస్తాడు. విశ్వామిత్రుని ముఖంలోని ఒక్కొక్క భాగాన్ని ఎలా బొమ్మకట్టిస్తున్నాడో చూడండి:

"అలుకమై మిట్టి మీదై పడి కెంపి
ముఱముఱమని బొమల్ ముడిపాటుగదుర
మిఱుమిఱు నిప్పు లక్షుల నుప్పతిల్ల
చిటచిట చెమటమై పొడము, నాసికము
పుటపుట కటములు పొరిపొరి నదర,
మొగమున జేవురు మురువు నటింప,
బుగబుగ నిగుడు నూర్పుల పొగ వెగయ,
కటకటపడి, బొదుగబడి హుమ్మనుచు"

విశ్వామిత్రుడు వివిధ మౌఖిక వికారాలతో కదులుతుండగా మనముందు నిలుస్తాడు. ఒక్క నిముషంలో ముడిపడ్డ కనుబొమ్మలు, నిప్పులు కురిసే కళ్లు, పుటపుట అదిరే కటాలు, జేవురించిన మొగం, బుగబుగ నిగిడే ఊర్పులూ, బొదు గరవటం, హుంకరించడం— యివన్నీ ఒకొ దకొ ఫిల్ములా సాగిపోతూ కనిపిస్తవి. చివరికి వీటికి పర్యవసానంగా విశ్వామిత్రుడు మూర్తీభూత రౌద్రరసంగా కనిపిస్తాడు. అప్పుడు

గౌరవ చక్కని 'షాటు' తీస్తాడు. విశ్వామిత్రుడు 'వేడి వేలుపు దిగివచ్చి ద్వీపంబులీదేర్చురీతి' "మూడగ్నులను మునిమూర్తియైనట్లు"దుర్నిరీక్ష్యుడైపోతాడు. చేయి తిరిగిన చేవగల్గిన కళావిదుడు తప్ప తదితరుడు ఇంతటి భావాన్ని ఇంతగా గుండెకు పట్టే విధంగా చెప్పలేడు. సోమన తెచ్చిన వృషభాన్ని ఇంత చక్కగా నేవర్ణిస్తాడు. ముసిడి చౌడయ్యకథలో చౌడయ్య బసవని మట్టి నుద్దేశించి, "వెడలుము, వెడలుము వృషభేంద్ర" అనేసరికి వట విటపాన్ని చీల్చుకొని వృషభరాజము పైకుబుకుతుంది. దానిని సోమన యిలా వర్ణిస్తాడు.

"విలచి విట్రించి ఘటిల్ ఘటిల్లనగ
వలరుచు అంకెలందంద వైచుచును
వాల మల్లార్చుచు కాల ద్రవ్వుచును
నేల గోరాడుచు నీడ కుర్కుచును
నడివీధి కెగయుచు నొడలు పెంచుచును
వడగొని పఱవుచు నిడు జంగిలించుచు
తగిలి గద్దించుచు తలకుచు మూతి
యిగిలించుకొని మొగం బెత్తిచూచుచును
చిఱుపెండ వెట్టుచు చిఱలు వొడ్చుచును
కుఱు జంగలిడుచు దిక్కులు చూచికొనుచు
ఊరకల్పొట్టుచు ఉరగడింపుచును
మూకకు నెగయుచు ముస్సుముస్సనుచు"

3. కల్పనలలో మన ప్రబంధకవులు కనిష్ఠికాధిష్ఠితులు. అయితే ద్విపద కవులు వారిని ఏమాత్రము తీసిపోలేదు. గౌరన కల్పనా చతురులకు వెన్నెల యిలా కనిపిస్తుందట :

"మనసిజుండనియెడు మటుమాయదొంగ
జనులపై మంత్రించి చల్లినయట్టి
మోహన భస్మంబు మురువున, విరహ
దాహకమై పర్వె తక్క వెన్నెలలు"

వెన్నెల విరహులకు వేడిగా ఉంటుంది. ఇది సామాన్య ధర్మం. కవులూ, రసజ్ఞులూ అందరెరిగినదే! అంతవరకే వర్ణించి ఊర్కొంటే గౌరన కల్పనా గౌరవము కన్పించేది కాదు. వెన్నెల మన్మథుడు, మంత్రించి జనులపై చల్లిన మోహన భస్మములాగుందట. మంత్రించి బూడిద చల్లడం మేటి దొంగలకు పరిపాటి. మన్మథున్ని మటుమాయ దొంగగా పోలుస్తాడు గౌరన. మాయ తెరిగిన దొంగ ఎవరికీ కన్పించకుండా తన పని నెరవేర్చుకొని వెళ్ళిపోతాడు. మనసిజుడు కూడా అనంగుడు కావడం మూలాన ఎవరికీ అగుపించకుండా చివురుటాకు బాకులు విసురుతుంటాడు. ఇంతయెత్తు ఊహించి గౌరన ఈ కల్పన చేసినాడు. భస్మం వెన్నెలలాగే తెల్లగా ఉండడం ఈ కల్పనా సారస్యాన్ని ఇమ్మడింపజేసింది.

4. అనేక కావ్యాలలో వర్ణనలు అజాగళ స్తనాలవలె కన్పిస్తాయి. తీర్థానికి తీర్థం, ప్రసాదానికి ప్రసాదమన్నట్టు వర్ణన లోకదారీ, కథ మరోదారీ నడుస్తుంటాయి. మహాకవి చేసిన ప్రతికల్పన, ప్రతి వర్ణన, ఔచిత్య సహితంగా ఉంటుంది. అంతేకాదు, కథా సూత్రానికి పులుగడిగిన ఆణిముత్యాలను సమకూరుస్తుంది. కథకు జిగిబిగి సమకూర్చే శక్తివంతములైన ఉత్ప్రేక్షలు పలకడంలో సోమన ఉద్దండుడు. మాదాంబ అనే శివభక్తురాలుంటుంది. ఆమె గర్భంలో నందికేశ్వరుడు బసవని అవతారంగా ప్రవేశిస్తాడు. ఆమె గర్భ చిహ్నాలను సోమన ఇలా వర్ణిస్తాడు :

అమృతాంశుడగు పుత్రు డతివ గర్భమున
నమరియుండుట నొక్క యాకలిగాదు.
పాండురంగని మూర్తి పడతి గర్భమున
నుండుటనో వెలరొందె మైదీగ
కాలకంధరు మూర్తి కడుపుననునికి
నో లలితాంగి చన్మొనలు నలుపెక్కె.

యోగీంద్రహంసు డయ్యువిదగర్భమున
రాగిల్లుటనొ నడ వేగంబు లెసడ"

ఈ చరణాల్లో గర్భవతి సాధారణ లక్షణాలు వర్ణించబడ్డాయి. ఆకలి కాకపోవడం, ఒళ్ళు తెల్లబడడం, చూచుకాలు నలు పెక్కడం, నడక సడలిపోవడం,— ఇవి సామాన్య లక్షణాలే. అయితే సోమన ఈ లక్షణాలను ఉత్ప్రేక్షించడంలో పనితనం కనబరుస్తాడు. నందికేశ్వరుడు అమృతాంశుడు. అతని అవ తారమే గర్భస్థ శిశువు. అమృతాంశుడు కడు పులో ఉండడం వల్లనే ఆకలి కావడం లేదట. ఇలాగే చెబుతూ చివరకు హిమాచలం వంటి ఎత్తయిన ఉత్ప్రేక్షచేస్తాడు. మాదాంబ నడక సన్నగిల్లడానికి కారణం ఆమె కడుపులో యోగీంద్ర హంసుడు రాగిల్లుతుండడమేనట. నందికేశ్వరుడు యోగీంద్రులలో తలమానికం. యోగి అయినవాడు శమదమాదుల వలన నిశ్చలంగా ఉంటాడు. యోగులలో ఇంద్రుని వంటివాడు నందికేశ్వరుడు. అంతేకాదు. యోగీంద్రులలో హంస వంటివాడట. సోమన వర్ణిస్తున్నది ఆమె మందగమనాన్ని. మాదాంబ ఎంత అలసంగా నడుస్తున్నదీ మనకు చెబుతున్నాడు. హంస మందగమనానికి ప్రశస్తమయినది. యోగీంద్రులలో హంసవంటివాడు నందికేశ్వరుడు. అతడు మాదాంబ గర్భస్థుడు. అందుచేతనే ఆమె నడ వేగం బొత్తిగా సడలి పోయిందంటాడు. బసవడు నందికేశ్వ రావతారం కావడం వల్ల భవిష్యత్తులో అతని వ్యక్తిత్వానికి బలం చేకూర్చినాడు సోమన. బసవని మహిమలను వర్ణించ దలిచి నపుడల్లా సోమన వాచ్యంగా చెప్పడు. ఏదో ఒక సహజమైన అంశాన్ని తీసుకొని భంగ్యంతరంగా కథా శరీరానికి అతికించి భావస్ఫూర్తి కలిగిస్తాడు. బసవే శ్వరుని బాల్య వర్ణనం ఈ దృష్టితోనే చేస్తాడు.

"వెనుక చీకటియుండ తనకేటి తేజ
మనుగతి దీపంబు గనుగొని నవ్వు
నరుదొంద పద్మాసనాసీన వృత్తి
బొరి నభ్యసించు పొల్పున గూరుచుండు.
పూని ద్వితీయ శంభుండను నంది
నే నను భావన నిల దోగియాడు".

ఒసపడు బాల్యం నుండిసే అలౌకిక శక్తులు కలవాడు. పసితనంలోనే బసవని అసదృశ ప్రజ్ఞ కన్పించేలాగా సోమనాథుడు చిత్రమైన సన్నివేశం తీసుకున్నాడు. పసి పాపలు దీపాన్ని సమీపించి నవ్వడం, రెండు కాళ్ళు ఒకదానిపై ఒకటి చేర్చి కూర్చోవడం, దోగాడడం వంటివి అతి సాధారణాంశాలు. బసవడు బాలుడుగా ఉన్నప్పుడు ఇలాంటివే చేస్తాడు. అయితే ఆ చేయడంలో అంతరార్థం ఉంది. అతడు దీపాన్ని చూచి నవ్వడంలో గొప్ప వేదాంత ముంది. కాళ్ళు ముడుచు కోవడంలో భవిష్యత్తులోని అతని పద్మాసనాసీనత స్ఫురితమైంది. దోగాడడంలో నందీశ్వరత్వం భాసించింది. ఇలాగ బసవని వ్యక్తిత్వానికి రూపుదిద్దడంలో సోమన మామూలు సంగతులను సైతం మహాకావ్యశాఖనులుగా మలుచుకున్నాడు.

5. ఉక్తివైచిత్రి ఉత్తమ కావ్యాలలో ఉండి తీరవలసిన సల్లక్షణం. మాటలను కొంచెం ఏటవాలుగా చెబితేనే తమాషాగా ఉంటుంది. ఎలనాగ వాలుచూపులాగా, చమత్కార సిద్ధికి ఉక్తివైచిత్రి ఉపస్కారకం. చిత్తవిద్రుతి కలగాలంటే చమత్కారమే ఉపాదేయం. కావ్యంలోని ప్రతిపంక్తి మనకు రససిద్ధి కలిగించదు. రససిద్ధి కలిగించలేని పట్టులలో కవులు చమత్కారాన్ని ఆశ్రయిస్తారు. చమ

త్కారం అర్థగతంగా, శబ్దగతంగా ఉంటుంది. శబ్దగతమైన చమత్కారానికి ఉక్తివైచిత్రి ఉపయుక్త మవుతుంది. ఈ వైచిత్రులను బహుముఖంగా చూపించడంలో సోమన, గౌరనలు కొమ్ములు తిరిగినవారు.

'పిళ్ళ నైనారు' కథలో సోమన ఉక్తివైచిత్రి పరాకాష్ఠనందుకొన్నది. ఒక విప్రకుటుంబంలో కుమారస్వామి అంశమున పిళ్ళనైనారు జన్మిస్తాడు. నైనారు తండ్రి ఒకనాడు ఊరి బయటి కొలనులో కొడుకును గట్టున నిలిపి స్నానం చేస్తుంటాడు. విమానయానులైన శివపార్వతులు పిల్లవాణ్ణి చూస్తారు. భవానిలో మాతృత్వం పొంగి చనుగవ సేపగా క్రిందికి దిగి నైనారుకు చనుబాలు కుడిపి అదృశ్యురాలవుతుంది. నీటిలో మునింకిన బ్రాహ్మణుడు లేచి వచ్చి నైనారు ముందున్న పైడిగిన్నె, పాలు ఎక్కడివని ప్రశ్నిస్తాడు. అప్పుడు తండ్రితో నైనారు ఇలా అంటాడు :

"దివి నల్లపోయెడు దేవదేవేశు
కవనుండి యయ్యుమా కాంత పేతెంచె
ఉరు జటాజూట భాస్వరు కడనుండి
చిరమణి మకుట భాస్వర యేగుదెంచె.
తగ చంద్రరేఖావతంసుని నిల్పి
సుగుణావతంస తత్సుదతి యేతెంచె
కరమొప్ప నీలకంధరు కడనుండి
సరసర కంబుకంధర యేగుదెంచె
ఘన చందనాంకు వక్షఃస్థలి బాసి
స్తనచందనాంకవక్షఃస్థలి వచ్చె
ఉరగేంద్రహారుని యీరుల నుండి
వర రత్నహార సుందరి యేగుదెంచె
ఆ మహాశగమను నలమేన నుండి
కామిని వరహంసగమన యేతెంచె
ముల్లోకముల తేవి మందరనుండి
ముల్లోకముల కెల్ల తల్లి యేతెంచె"

సోమన చెప్పదలచుకున్నది అతిస్వల్పం. శివపార్వతుల కవలో నుండి పార్వతి విడివడి క్రిందికి దిగివచ్చింది అని. ఈ అంశాన్ని ఏడు ద్విపదలలో ఒకదాని కంటే మరొకటి విచిత్రంగా చెబుతాడు. శివుని వీడి పార్వతి విచ్చేసినదని ఏడుసార్లన్నా ఒకదానితోనొకటి సంబంధం ఉండీ లేనట్టనిపిస్తుంది. శివుడు-పార్వతి- అతడు ఉరుజటాజూట భాస్వరుడు, ఆమె చిరమణి మకుటభాస్వర. అతడు చంద్రరేఖావతంసుడు, ఆమె సుగుణావతంస. ఇలాగే ఇద్దరు పరస్పరం అర్ధాంగులే. అయితే సోమన ఇద్దరి బాహిరంగిక వైవిధ్యాన్ని సూచించే పదాలు ప్రయోగిస్తూ చివరి పదాల్లో శివున్ని త్రిలోకపతిఅంటాడు. పార్వతి కేవలం కుమారస్వామికి, వినాయకునికే తల్లిగాదు-త్రిలోక జనని. అందుచేతనే పిళ్ళనైనారును చూడగనే ఆమె చనుగవచేసింది. మాతృభావన పట్టలేక పాలుగుడిపి వెళ్ళింది.

గౌరన కూడా ఈ రకమైన వైచిత్రులను రేఖామాత్రంగా ప్రదర్శించినాడు. ఉల్కాపతనాన్ని వర్ణిస్తూ

"మెరుపులు ధళధళ మెరియక మున్నె
ఉఱుములు పెళపెళనుఱిమె, నయ్యురుము
లట మిన్ను తలమ్రోయు నంతకుమున్నె
పెటపెట పెటిలి పెన్పిడుగులు పడియె"

నంటాడు. చివరికి గానీ తెలియదు పిడుగులే మొదటపడినవని. అంటే ఉల్కాపతనం అంత ఉద్ధృతంగా ఉన్నదని ఉక్తి వైచిత్రి ద్వారా సూచిస్తున్నాడు.

6. కావ్యజ్ఞులు కావ్యరచనలో కల్పనాశక్తికి ప్రథమ తాంబూల మిస్తారు. తరువాతి స్థానం పరిశీలన శక్తిదే. కవి కేవలం భావపక్షాలపై ఎగిరి ఆకాశమంత యెత్తులనే పరికించడు. మామూలు కాళ్లతో నేలపై నడచి

సామాన్యవిషయాలు ప్రైతం సంగ్రహించి మేధా పేటికలో భద్రపరచుకొంటాడు. కావ్యంలో అవసరమైనప్పుడు వాటిని పుంఖానుపుంఖంగా వదులుతాడు. తెలుగు కవులలో కృష్ణరాయల కున్న వస్తు పరిశీలనశక్తి అనంతము. అతని తరువాత బహుముఖమైన పరిశీలన శక్తి గల వారు ద్విపద కవులే. అందులో గౌరన, సోమనలే. సోమన తన కావ్యాలలో చండాల, యాదవాది నానాజాతుల వేషాలను, వారి ఆచార వ్యవహారాలను ఎంతో హృదయం గమంగా వర్ణించినాడు. గౌరన చండాలపతి వీరబాహుణ్ని ఇలా వర్ణిస్తారు.

"కుఱువెంద్రుకల కోరకొప్పిడి, కావి
యుఱవిడు తల నిట్టునట్టును జుట్టి,
తేగురుబొట్టిడి, చెవినంకు కొడుపు
లాగుగాద్రేల తెల్లనిముద్దువిల్చి,
తొలులు వోయిన ప్రాతతోలున గప్పి,
పలుగత్తి మొల నచ్చుపడ నమరించి,
కరుమైలపేలిక గానించి, నడుము
బడికివేసిన యరపట్టె బిగించి,
యెడమచే పళుమాంస మేర్చిన గుదియ
కడమచే నినుపయుంగరముల గుదియు
కడతాతిగా బూని—"

వీరబాహుడు కళ్ళముందు నిలుస్తాడు. గౌరన తనకాలంనాటి పెద్దమాదిగ వేషాన్ని వీసరవో కుండా వర్ణించి తన వ్యక్తి పరిశీలనశక్తిని వ్యక్తపరచినాడు. సోమన పరిశీలనశక్తిగూడా దొడ్డదే; బెజ్జమహాదేవి కథలో అది ద్యోత మానమైంది. బెజ్జవ్వ శివభక్తురాలు. ఆమెకు పరమేశునికి తల్లిలేకపోవడం విచారాన్ని కల్గి స్తుంది. పుత్రవాత్సల్యంగా పరమశివున్ని తన తనయునిగా భావించుకొని ఇలాపరిచర్యలు చేస్తుంది.

"తొంగిళ్ళపైబడి లింగమూర్తికివి
అంగనకావించు నభ్యంజనమ్ము
ముక్కొత్తు చెక్కొత్తు ముక్కున్నపులుము
అక్కొత్తు కడుపొత్తు అటవీపు నిమురు
పెరుగంగవలెనని తరుణి వీడ్వడగ
చరణముల్, కరములు చాగంగ దిగుచు.
... ...
పడతిచే వీరతూ పొడిచి బొట్టిడును.
మడది యంగుష్ఠంబు మన్నింత మెదిచి
కడవ నంటినయట్టి పిడుక విభూతి
యడర పుత్రుని నొసలారంగబూయు"

పసిపిల్లలపెంచే క్రమపద్ధతిని పరిశీలించి సోమన పై చరణాలలో బహుసహజమైన పలుకుబడులలో చిత్రించినాడు. నేటికిగూడా జనపదాలలో పసిబిడ్డకు స్నానం చేయించిన తరువాత 'దిష్టి' తగులకుండా ఉండడానికి కాలిమట్టిని తీసి నొసటికి పూస్తారు.

7. ఏ అలంకారం లేకుండ రస నిష్పత్తి కలిగించడం కష్టం. రీతి, వృత్తి, శయ్య, పాకం, అలంకారం అన్నీ కలిస్తేనే రససిద్ధి కలుగుతుంది. ఇది మన ప్రౌఢ సాహిత్య జ్ఞుల అభిప్రాయం. ఇవేవీ లేకుండా నే సామాన్య భావంతో గుండెలు ద్రవించుకు పోయే విధంగా రచన జేసినారు ద్విపద కవులు. బెజ్జ మహాదేవి కథలో సోమనాథుడు రచించిన అయిదు ద్విపదలు ఒక మహాకావ్యా నికిఉండవలసిన మహత్తునుకలిగిఉన్నవి. బెజ్జ మహాదేవి కఱకంఠ శ్రీపాద కమలాంతరంగ. ఆమెకు పరమేశ్వరునికి తల్లిలేకుండా ఉండ డము విచిత్ర మనిపించి ఒకమాటు యిలా వితర్కించుకొంటుంది.

"తల్లి గల్గిననేల తపసిగానిచ్చు
తల్లి గల్గిననేల తలజడ ల్గట్టు
తల్లియున్న విషంబు ద్రావనేలిచ్చు

తల్లియుండిన తోళ్ళు దాల్ప నేలిచ్చు
తల్లి పాముల నేల ధరియింప నిచ్చు
తల్లి బూడిద యేల తాబూయ నిచ్చు
తల్లి పుచ్చునె భువి తనయుని తిరియ
తల్లి పుచ్చునె సుతు వల్లకాటికిని ?"

ఏ వేదాంతికీ ఏ మహా కవికీ అందని సందేహ మిది. 'ఛలకన మరి తల్లిలేని సుతుడు' అని మన లోకోక్తి. సోమన దీనిని సోమకిరీటునికి అనువర్తింపజేసినాడు. నిజంగా శివునికి తల్లివుంటే ఇంత దుర్దశ పట్టేదా అని అనిపించేలాగా చిత్రించినాడు. శివుడు అయోనిజుడు, ఆదిమధ్యాంతరహితుడు అని తెలిసినా అయ్యో అతనికి అందరిలాగా తల్లి ఉంటే బాగుండేదే అని మనం తల్లడిల్లేలాగా వర్ణించినాడు. పై రీతిగా భావించిన బెజ్జమ్మ చివరకు ఇలా అనుకొంటుంది :

"తా నింత వాడయ్యె తల్లి లేకయును
తా నెంత పెరుగునో తల్లి గల్గినను"

ఇవి పొడిపొడి మాటలు కావు. అశ్రాంత పతాకస్థాయి నందుకొన్న దివ్య రసోక్తులు. గుండె చెమ్మగిల్లడానికి, మనస్సు పరవశం కావడానికి దీనికి మించిన శైలీ, రీతీ మరొకటి లేదు. విడి విడి మాటలతో ఎదదలను దూసుకుపోయేవిధంగా కావ్య మల్లడంలో సోమనకు మన మహాకవులు పెక్కురు దిగదుడుపు.

8. వ్యంగ్యం కావ్య శరీరానికి ఆత్మ వంటిది. నాడూ, నేడూ అందరి అంగీకార ముద్రను పొందిన అంశమే యిది. వాచ్యార్థాన్ని సుస్పష్టం చేసే సుశక్తిమైన పదజాలంతోపాటు, ఆ అర్థం వెనకాల సముద్ర గర్భంలో రత్నావళి వలె వ్యంగ్యార్థమును పొదిగిన వాడే మహాకవి. ద్విపద కవులు అచ్చటచ్చట సునిశితమైన వ్యంగ్యవైభవాన్ని ప్రదర్శించినారు.

గౌరన హరిశ్చంద్రోపాఖ్యానంలో హరిశ్చంద్రు డమ్ముడుపోతున్న ఘట్టంలో చక్కని వ్యంగ్యాన్ని అందించినాడు. చండాలపతి వీరబాహుడు హరిశ్చంద్రున్ని కొంటానని ఘుందుకు వస్తాడు. అప్పుడు నరేంద్రుడు కటకటపడి 'మాలవాడవు' నీవేమి కొనగలుగుతావని వీరబాహున్ని నిందిస్తాడు. రాజును అధిక్షేపిస్తూ వీరబాహు డంటాడు.

"మాటి మాటికి నన్ను మాలవా డందు
నీకు రోయగనేల ? నీ తండ్రికులము
నా కులంబును నొక్క నాడెమైయుండు
నిప్పుడే నెట్లుంటి నేమి ?"

హరిశ్చంద్రుని తండ్రి త్రిశంకువు. అతడు వసిష్ఠశాపంవల్ల చండాలు డవుతాడు. అందుచేత వీరబాహునివలె హరిశ్చంద్రుడు గూడా చండాల పుత్రుడే. ఇది వాచ్యము. వీరబాహుడు నిజంగా చండాలుడుగాడు, విశ్వామిత్రునిచేత ప్రార్థితుడై ఆ రూపాన వచ్చిన యముడు. యముడు సూర్యుని కొడుకు. హరిశ్చంద్రుడు సూర్యవంశంలో పుట్టినవాడు. అందెయిరువురూ సూర్యకులానికి సంబంధించినవారే. ఇది వ్యంగ్యము. వాచ్యార్థంలో నిందలుగా కనిపిస్తున్న మాటలు వ్యంగ్యార్థంలో అభినందనలుగా మారిపోయినవి. ఇది శ్లేషల వాసనలేని వ్యంగ్య సంపద.

ద్విపద కవులు ప్రజాభాషలో వ్రాయాలని పంతం బట్టినా కావ్యాత్మ వారిని అలా చేయనీయలేదు. ఒక్కొక్క మారు ఆవేశంలో సుదీర్ఘ సమాసాలను గుప్పించినారు. ఒక్కొక్క మాటు పాలమీగడల వంటి పసందైన పలుకుబళ్లను చిలికినారు.

సోమనాథుని సమాస ప్రౌఢిమను చూడండి :

"సారజంగమపాద సరసిజ యుగ్మ
ధారాళ మకరంద ధౌత శిరస్క-
శారదనీరదహార నీహార
తారామరాహార ధౌతయశస్క-"

గౌరన సమాస చాలనము చూడండి :

"స్ఫుటరోష శేషాహి ఫూత్కారఘోర
చటుల విషానల జ్వాలలకంటె
కుపిత కౌశిక పటుకుటిల కఠోర
విపుల శాపాగ్నుల వేడిమి ఘనము"

అగ్నికణికలు చిటపట మన్నట్టుగా ఉంది.

"దారుణ కరవాల ధారాహతారి
వీర కోటీర నవీన మాణిక్య
రంగవల్లీ-రణరంగ విఖ్యాత
మంగళ విజయ రమాకరగ్రహణ
శస్త్రమైన............ హస్తము"

ఒరలోనుంచి కత్తి దూసినట్టుగా ఉంది.

"మందార మంజరీ మంజుమరంద
నందదిందిందిర నందనారామ
కమనీయ వికసిత కనకారవింద
కమలినీతటలతాగారలతాంత
రచితశయ్యాతల రతిరయ గళిత
కచభర సురపుర గణికా..........."

తీగెలుసాగి పందిళ్ళపైకి ప్రాకినట్టుగా ఉంది.

అచ్చతెలుగు పలుకుబళ్లు ప్రయోగించడంలో ఇద్దరూ సిద్ధహస్తులే :

సోమన : ఏట, కొట్నము, చిఱువాడుచు, చిలివిలివోవు, అలుగులువారు, కొఱడు గొౕట్రు, పొట్లము, లెంగులు ఇత్యాదులు.

గౌరన : తలపువ్వవాడక, పచ్చపైకము, తచ్చులు పచరించి, ఒఱలంగ, చుఱుకు కన్ను, బొమ్మంచుమోవి, పరిమాణించు, బడిశపాతము, నంబళి ఇత్యాదులు.

ఈ యిద్దరిలో సోమనాథుణ్ని పోతన, శ్రీనాథులు అనుకరించినారు.

శ్రీనాథుడు హరవిలాసంలో వ్రాసిన 'చిఱుతొండనంబికథ' పై సోమన బసవపురాణములోని 'సిరియాళునికథ' ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది.

పోతన భాగవతంలో 'ప్రహ్లాద చరిత్రము' రసవత్పట్టము. అందులో 'మందార మకరంద మాధుర్యమునదేలు' అనే పద్యం రసవత్తరమైనది. ఆ పద్యం సోమన బసవపురాణంలో వ్రాసిన దిగువ ద్విపదలకు అనుకరణము.

క్షీరాబ్ధిలోపల క్రీడించు హంస
కోరునే పడియలనీరు ద్రావంగ
చూత ఫలంబుల చుంబించు చిలుక
బ్రాతి బూరుగు మ్రానిపండ్లు గన్గొనునె
రాకామల జ్యోత్స్న ద్రావు చకోర
మాకాంక్ష సేయునే చీకటిద్రావ
విరిదమ్మివాసన విహరించు తేటి
పరిగొని నుడియునే బచ్చలి విరుల"

ఇక పోతన పద్యం చూడండి.

"మందారమకరంద మాధుర్యమున దేలు
మధుపంబు వోవునే మదనములకు
నిర్మలమందాకినీవీచికల దూగు
రాయంచ సనునె తరంగిణులకు
లలిత రసాల పల్లవ ఖాదియై చొక్కు-
కోయిల సేరునే కుటజములకు
పూర్ణేందు చంద్రికాస్ఫురిత చకోరక
మరుగునే సాంద్ర నీహారములకు"–

పై పద్యంలో సోమన ద్విపదలలోని భావమే చిత్రితమైంది. పోతనవంటి మహాకవి పద్యానికి మాతృక రచించిన సోమనాథుడు ద్విపద కవి కావడం ద్విపదలోని దివ్యకావ్య శక్తికి తార్కాణ.

ద్విపదవంటి సామాన్యచ్ఛందస్సులో మహా కావ్యాలు వ్రాయవచ్చునని సోమనాదులు ఎలా నిరూపించిందీ నేను ఈ వ్యాసంలో ఎత్తి చూపడానికి ప్రయత్నించినాను. అయితే ద్విపద విషయంలో ఒక్క చిక్కు మాత్ర ముంది. ఛందోవైవిధ్యం కావ్యానికి జీవం పోస్తుంది. అది లేనప్పుడు చేంత్రాడులాగా ఎగుడూ దిగుడూ లేక ఒకేరకంగా సాగి పోతే విసుగు పుట్టుతుంది. ద్విపద కావ్యాలను అందుకే ఏకధాటిగా చదవలేము. కాని సోమన గౌరనలు కావ్య నిర్మాణ మర్మ జ్ఞులు. తాము తీసుకొన్న ఛందస్సు ఒకటే యైనా విపుల కావ్యాలను విసుపు కల్గించ కుండా నడిపించినారు. ద్విపద మాత్రా చ్ఛందస్సు కావటం వలన గురు లఘ్వక్షరా లను మార్చి మార్చి ప్రయోగించి గారడీ చేసినారు. సోమన, బసవ పురాణం తీసు కొందాం. ద్విపద ఎన్ని రకాలుగా నడపించో చూడండి:

"ఈ నిరహంకార మీ సదాచార
మీ నిరంతర భక్తి యీ ప్రభుశక్తి
యీ సిద్ధి పాండిత్య మీ నిత్యసత్య
మీ సుకుమారత్వ మీ యాత్మతత్వ"ము.

అంత్యనియమాలతో జంగలుపాస్తూ నడిచింది.

"శివరాత్రి నిత్యంబు చెల్లింపకావ
శివభక్తులెల్లను శివుడను కావ
మృదువైన నొకమాట యడుగవి కావ
యడిగిన యర్థంబు గడవని కావ"

అధికారంగా బెత్తమాడిస్తున్నట్లుగా నడిచింది.

"అకలంక! మీరప్పు డన్నారు నేను
విన్నార, పుత్రుడు నున్నాడు, చదువు
చున్నాడొ, యాడుచున్నాడో,—"

దీనంగా మాట్లాడినట్లుగా ఉంది.

ఇలా రకరకాల గతులలో ద్విపదను నడ పడం వల్ల చదివినా కొద్ది చవులూరించే కావ్యా లను సోమనాదులు రచించగల్గినారు. బసవ పురాణము, పండితారాధ్య చరిత్రము, హరి శ్చంద్రోపాఖ్యానము మున్నగు ద్విపదకావ్యాలు మార్గకవితారీతిలో వ్రాయబడిన మహా కావ్యా లకు ఏమాత్రము తీసిపోవు. ద్విపదలలో నిక్షిప్తమైన దివ్యకవితను రసజ్ఞులు ఓపికతో ఆస్వాదింతురు గాక!

(జూన్ 28, 29, 30 తేదీలలో తిరుపతిలో జరిగిన విద్వత్సభలో చదువబడినది.)



వ్యాసము :

పద కవితా పితామహుడు పాడిన దేశి వరుసలు

— శ్రీ బి. రామరాజు, ఎం. ఏ.

జానపద గేయ సాహిత్యము చిరకాలమునుండి తెలుగునాట వృద్ధియైన దనుటకు మన పూర్వకవులు పేర్కొన్న సమకాలిక గేయ రీతులే గొప్ప సాక్ష్యము. ఈ గేయ కవితలే రానురాను దేశికవితలుగా పరిణతి నొందెను. పద కవితా పితామహుడని పేరెన్నికగన్న తాళ్ళపాక అన్నమాచార్యుల వారు తమ కాలమందు వినబడుచుండిన జానపద గేయములమాదిరు లన్నిటికిని సరిపోవునట్లు సంకీర్తనముల రచించిపెట్టిరి. అన్నమయ్యగారు శేషశైలము పదములు శృంగారముగ పద కవితా మదవతిని పల్లకిని దండె నెత్తిరో కాని అప్పటినుండి ఆమె విహరింపని తెలుగు పొలమే లేదు. అన్నమయ్యగారి భార్య తొలి తెలుగు కవయిత్రి తాళ్ళపాక తిమ్మక్క. వీ రిరువురు మన జాతికి పురాణ దంపతులు.

"అవనిలో తాళ్ళపాకాన్నయ్య గారి
తరుణి తిమ్మక చెప్పె తాను సుభద్ర
కళ్యాణ మను పాట కడుమంచి తేట"

యను పాట నిప్పటికిని మన యిండ్లయందింకను బోసినోటి యవ్వలు పాడు కొందురు. తాళ్ళపాకవారి సంతాన మంతయు పద కవితలకు పంటపొలము. వీరి మనుమడు చిన తిరుమలాచార్యులు. ఈయన పదములు వ్రాయుటయే కాక "సంకీర్తనలక్షణము"గూడ రచించెను. తాళ్ళపాకవారి రచనములు జానపదగేయ సాహిత్యమున చేరక పోయినను గేయ స్వరూపములను వాని పరిణామమును మాత్రము సూచించును. "సంకీర్తన లక్షణము" నందు ఏలలు, గొబ్బిళ్లు, చందమామ పదములు, అర్ధ చంద్రికలు మొదలగు గేయముల లక్షణములు వివరింపబడియున్నవి. గేయ కవితకు తాళ్ళపాకవారు తిరుపతి స్వామి సన్నిధిని పట్టాభిషేక మొనర్చిన నాటినుండి అనాగరకుల నడుమ సెల యేరు వలె పరుగెత్తుచుండిన జానపదగేయ స్రవంతి వేంకటేశ్వరస్వామి పాదముల కడ సంగీతము నింపుకొని పూర్ణ సరస్వతి యైనది.

అన్నమయ్యకు (౧౪౨౪ — ౧౫౦౩) పూర్వముతెలుగులో పాట లుండెననుటకు సాక్ష్యము దప్ప "ఈ పాట లానాటి"వని చెప్పగలవి లేవు. నాచన సోము

నాథుడు తన వసంత విలాసములో చెప్పినదన్న జాజరపాటయొక్కటి మాత్రమే కలదు. కృష్ణమాచార్యులు రచించిన సింహగిరి నరహరి వచనములు శ్రీరంగ నాథ వచనములు ప్రతాపరుద్రుని కాలము నాటివి (౧౩౦౦) కలవు. కాని యవి "తాళబంధచ్ఛందో విరహితములు"; చూర్ణికలు. గార్లపాటి లక్ష్మయ్య ఏగంటి వచనములు రచించినవా డేకాలము వాఁడో ఇదమిత్థముగా చెప్పజాలము. పాల్కురికి సోమనాథుని తెరువాలి వాడనుట మాత్రము నిశ్చయము. ఇక అన్నమయ్యగారి అసంఖ్యాక కీర్తనములే యానాటి గేయ రీతుల దెలిసికొనుటకు మనకు తోడ్పడు ఆధారములు. ఈ సంకీర్తనములం దాయన తమ కాలమున వాడుకలోనుండిన గేయరీతుల నెన్నింటినో యిమిడ్చెను.

నన్నెచోడుడు "ఉపవిష్టంబు మిగుల" పాడినట్టి ఊయల పాటలనుపేర్కొనెను. ఈనాడు "ఒన్నమల్లివా యను నడుగులు లొట్టైలో ఆవిర్భవించెనే ఉయ్యాలో" యను సూపులపాట యొకటి వినుచున్నది. "అలరజంపెలమైన యాత్మలం దుండని యలవాటు సేసెనీ యుయ్యాలా" యను అన్నమయ్యగారి పాట పైవరుసలో నడచినదే. ఎనిమిది "శిత తాళ" ఆవృతముల పాదములు పండ్రెండును రెండు పాదముల పల్లవియును గల దీపాట. "ఎన్ని బాధల పెట్టి యేచెదవు నీవింక, ఎంత కాలమునదాకా కష్టము" యను నిట్టి పాటగూడ అన్నమయ్యగారిదే. వీనిలో నైదేసి మాత్రల యావృతములు మెల్లగా నడుచుచు సాగిపోవును. ఉపదేశమో, భావమో, యభిప్రాయమో చక్కగా చెప్పుటకు వీలుగా నున్నదీరీతి. పాల్కురికి సోమనాథుడు చెప్పిన "తుమ్మెద, వెన్నెల" పదములు కూడ "కట తకిట" యావృతములందే నడచును. "తొల్లిటి వలె గావు యింక తుమ్మెదా, ఒల్లవుగా మమ్మునింక తుమ్మెదా" యన్న తుమ్మెద పాట అన్నమయ్యగారి కృతి. "శివ శివ యనమేలు తుమ్మెదా, శివుడంటెనే వినమేలు తుమ్మెదా" యను ఏగంటివారి పాటలో తుమ్మెద శివుని సూచించిన, అన్నమయ్యగారి పాటలో వేంకటేశ్వర స్వామిని సూచించెను. "పచ్చారు ప పల్లె తుమ్మెదా, ఎక్కడిదీ ఎల్లావు తుమ్మెదా" యను పల్లెపాటలో ముందుదుకు కోడలు సూచింప బడినది. "ఓయి, శ్యామల్లార, తుమ్మెదా, పండిన వరిచేలు తుమ్మెదా" యను కోత పాటలోని తుమ్మెద పదము కేవల మూతపదమే. అన్నమయ్యగారీ పాట రూపమును మార్చి, "తుమ్మెదరో" యను పాదాంత పదముతో చెప్పినపాట నెవ్వరును అనుకరింపరైరి.

గౌరుకొమ్మ రోకట దంచుచు జంగమ లింగము మల్లికార్జునుని శబర కాంతలు పాడినట్లు నన్నె చోడుడు వర్ణించెను. విన్నకోట పెద్దన రోకటిపాటలు తరువోజ లనెను. ఈనాడు వినబడు రోకటి పాటలుకొన్ని తరువోజకును ద్విపద కును మధ్యగానున్న వరుసలో గలవు. వీనిని విన్నచో "సువ్వి రామచంద్ర సువ్వి సువ్వి కీర్తిసాంద్ర సువ్వి సువ్వి సీతమ్మ మాకు శుభము లిమ్మా" యను కొట్నముల పాట పెండ్లిపాటలలోనిదేగాని అట్టి లోక వ్యవహారమున గల దంపుడు పాటల కోవలలోనిది గా దనిపించును. దీనిని సువ్వాల యనుటగూడ గలదు. ఇది త్రిశ్రగతిలో కొట్నముల వేగమునకు అనుకూలముగా నడచుచున్నది. పాదమునకు రెనిమిదేసి "తకిట"ల చొప్పున రెండు పాదములు గల రచనము. తులసీదళము, రామ సువ్వాల వంటి పాటలన్నియు నిట్టివే. పాల్కురికి పేర్కొన్న రోకటి పాటలు తరువోజల వరుసలో వ్యాపించిన నాలుగు "తకిట తక" ఆవృత్తముల రచనలో లేక త్రిశ్రగతిలో నడచిన రచనములో తెలియరాదు. పాల్కురికి తెలంగాణమువాడు కనుక, తెలంగాణమున ప్రచార మందున్న రోకటి పాటల బాణమున్న సది త్రిశ్రగతి మరియు చతురశ్ర గతిలో నడుచునవిగా నున్నవి. అన్నమయ్యగారి "సువ్వి సువ్వి సువ్వాని, సుదతులు దంచెద రోలాల" యను పాట చతురశ్ర గతిలో నడచినది. "సువ్వి సువ్వి సువ్వాలమ్మ — నవ్వుచు దేవకి నందను గనియె" అను పాటకూడ ఇట్టిదే. "భారమైన వేపమాను పాలుపోసి పెంచినాను — తీరని చేదేకాక తియ్య నుండీనా ?" వంటి త్రిశ్రగతి పాట లన్నమయ్యగారు పాడినను సువ్విపాటలు మాత్రము పాడకపోవుట వింతగనే యున్నది.

పాల్కురికి చెప్పిన ప్రభాత పదములు మేలుకొలుపులు కావచ్చు. కృష్ణుని, శివుని, సీతమ్మను జీవుని మేల్కొలుపుపాట లీనాటికేని ప్రచార మందున్నవి. ఇవి యన్నియును "కేశవ యని నిన్ను వాసిగ భక్తులు వర్ణించు చున్నారు లేరా ?" యను వరుసలో నెనిమిది 'తకిట' ఆవృతముల పాద ములతో నొప్పుచున్నవి. "మేలుకొనవే చంద్రశేఖర, మేలుకొనవె ఇంద్ర వందిత" యను నట్టి పాటలు త్రిపుట తాళములో (తకిట కిటతక యను మిశ్రగతిలో) గూడ కలవు. అన్నమయ్యగారు

"ఏకాంతలో నిన్నెనసి తలచిరని
లేకలు వచ్చెను లేవయ్యా

శ్రీకాంతుడవగు శ్రీవేంకట నా
శ్రీకదళాక్షుడ లేవయ్యా" యను పాటయేగాక,

"పొలయలుక నిద్దరలు భోగించ దొరకొంటి
అలర వడి మేల్కొనవె అఖిలేశ్వరా" యను పాటయును
"ఎందాక నిద్ర నీకిదె తెల్లవారె గదె
ఇందిరా రమణ నీవిటు మేలు కొనవే" యను పాటయును ఖండగతిలో నాలుగు కిటతకిట పాదములతో ప్రభాత సంకీర్తనములు రచించెను.

"ఉయ్యాల బాలు నూచెదరు కదు
నొయ్యొ నొయ్యొ నొయ్యనను" యనునది శంకరాభరణపు చతురశ్ర గతి పాట. లాలిపాట. "లాలి అచ్యుతానంద లాలి ముకుందా, రార పరమానంద రామ గోవిందా" యనునది కూడ అన్నమయ్యగారిదే యను అభిప్రాయ మిప్పుడంతటను వ్యాపించుచున్నది. వేంకటేశ్వరస్వామి అన్నమయ్యగారి దృష్టిలో నవయువకుడు. కనుక లాలిజోల లెక్కువగా పాడుట కవకాశము లభించ నట్లున్నది. కాని కృష్ణ జయంతి ప్రకరణ సూత్రము పెక్కుచోటుల గలదు. ఆ సందర్భమున "జోజో యని పిలుపు జోలపాడరో, సాజపు జయంతి నేడే సఫల మిందరికి" యను పాట దేశాక్షి రాగమున త్రిశ్రగతిలో పాడిరి. యక్షగానములందు శ్రీలపాటలు, లాలి, జోల, సువ్వాల, ధవళము వంటివి ప్రౌఢ దంపతుల నుద్దేశించి పాడెడు యలవాటు ఇటీవలిదై యుండును. ఆనాటిది కాదేమో...

నివాళి, మంగళ మనునవి గృహాసీమలో శుభకార్యముల సందర్భమున వినబడునట్టివి. నివ్వాళి దృష్టి తగులకుండుటకై పారాణి పళ్లెమును చుట్టు త్రిప్పుచు పాడునట్టిది. అన్నమయ్య స్వామినే పెద్దభూతమునుగా కీర్తించెను. ఇక నాతని పట్టగలిగిన దుష్టశక్తు లేమి యుండును. కనుకనే కాబోలు అన్నమయ్యగారు నివ్వాళి పాడినట్లు లేదు. మంగళముల మాత్రము పాడెను, 'జయమంగళము' 'శుభమంగళము' గల మంగళముల కాకాలమున నిశ్చితమైన వరుస యెద్దియు నేర్పడలేదేమో. మంగళ గానము, మంగళము, మంగళహారతి — హారతి ఆ రాత్రిక, అలతులు — మున్నగువాని సంబంధము లింకను విచారణీయములు.

అన్నమయ్యగారు శోభనపుపాటలుగూడ పాడిరి. "శోభనమే శోభనమే, వైభవముల పావనమూర్తికి" అను పాట చతురశ్రగతిలో నడచిన సంకీర్తనము. "గౌరీ కల్యాణము" నెత్తుకపోయినను 'లక్ష్మీ కల్యాణము' ను ప్రకటించిన పెండ్లిపాట యొకటి గలదు. స్వామిని మఱియు అమ్మవారిని పెండ్లికొడుకు పెండ్లికూతురులను జేసి, యీ మూడు [illegible] పాదాంతములందుంచి సేసుసేసుగా పాడిన పాటలున్నవి. ఇవి యీ కాలమున వినోదమాత్రము సెరపిన పెండ్లిపాటల స్థానము లేవో? "రావే రావే వద్దడి కోడల, పోవే పోవే అత్తయ్యా పొందులు సీతకు చాలును" అను పాటయును, బావ మరదలు సంవాదమును ఈ కోవకు చెందినట్టివే.

అన్నమయ్యగారి పాటలందు ఖండగతిలో నడచిన పాటలు చాల కలవు. నన్నయాది పూర్వకవి కావ్యములందలి [illegible] సీసపద్యములుగా నిటు స్త్రీల పాటలుగా మారినట్లు [illegible]. [illegible] పాటల వరుస, దంపుళ్ల పాటల వలెనే, [illegible] వరుసనే [illegible]. [illegible] రెండవ పాదమందలి చివరి గణములు [illegible] మారి [illegible] పాటను సీసపద్యముగా నడిపించినవి. ద్విపద [illegible] గూడ [illegible] మార్పు వచ్చినది. [illegible] ఇట్లు పాట వరుసలో గాక [illegible] పాటలు [illegible] తొలి దినములం దుండినవి. ఇట్టివి యక్షగానములందు జంపెలను పేరుతో కనబడు చున్నవి. యక్షగానములందు త్రిపుట, ఏకతాళ, జంపె, అర్ధచంద్రిక, కురుచ జంపె, [illegible] పాటలను, ద్విపద [illegible] తీసికొని సాగిపోయిన రచనమని [illegible], సుగ్రీవ విజయ యక్షగానము సాక్ష్యమిచ్చు చున్నది. ఆ తరువాత [illegible] తరలి పోయిన యక్షగానములందు [illegible] పాటలును, పదములును, [illegible]లును ప్రవేశించినవి. జంపెలు జానపదుల "హరి హరీ నారాయణ [illegible]" యను వరుసలోనివి. గత శతాబ్దముననే జంపెలు కథనమున నుపక్రమించినవి. అన్నమయ్య కాలమున జంపెలు కేవలము పాటలుగనే యుండెననుట కాతడు పాడిన ఖండగతి సంకీర్తనములే సాక్ష్యములు. మఱియును—

"నిత్యాయ విబుధ సంస్తుత్యాయ నిత్యాధి
పత్యాయ మునిగణ ప్రత్యయాయ" వంటి సీసపాదపు పాట

లీ విషయమును చక్కగా నిరూపించును. అన్నమయ్యగారి రచనము లందు ఖండగతిలో నడచు దేశిజనుల వాడుకలో నున్న వరుసలు చాల గలవు.

"కాయము మోచితి ఘనమని గడించితి
చేయార పుణ్యము చేసితినా" యనునది చెంచితపాట వరుసలో నున్నది.

"ఆత్మ పంజరములో నయమున నుండి నా
చేతనే పెరిగిన చిలుకా" యనునది చిలుక పాట.

"కొండ గొడుగుగపట్టె కొన్నాళ్లు - తా
కొండముమ్మల నేలె కొన్నాళ్లు" యనునది ఈ పాదాంత పదములతోడనే నడచెడుపాట.(ఇదికోలాట వరుసకుగూడ సమీపముగానున్నది.)

"ఏమి చిత్రం బేమి మహిమలు ఏమి నీ మాయావినోదము,
వామనాచ్యుత నిన్ను దెలియగ వసుధలో మా తరములా"
యనుదాని సంసార మాయాస్తవ మనవచ్చునుగదా!

"రామ రామచంద్ర రాఘవా
రాజీవలోచన రాఘవా" యనునది గోవింద పాట వరుస.

"మాపు లోపలిమాపు చూచికుర హరి నీ
పైపాత చూపులకు జాబైతి మోకి" యనునది

"ఈ యింటి కోడమ్మ ఎవరి రాచబిడ్డా
పొగొంచి పత్తికి వెడ డోర లాడుబిడ్డా" యను విసురురాతి పాట వరుస. ఇంకను తిశ్రగతి పాటలవలె యన్నమయ్య రచనములందు చతురశ్ర గతి పాటలు గూడ అనేకము లున్నవి. వీనిలో చాలవరకు

"కన్నులు దెఱవక కమల బాంధవుడు
వెన్నెల కేణువు వెలయు దిదే" వలె అవృతమునకు నాలుగేసి లఘువులు గల 'ఏకతాళి' వరుసలే. యక్షగానములు ఏకతాళిగ్రంథ మర్యాదను పొందినవి. ఐనను లోకమందు వాడుకలో నున్న ఏకతాళి వరుసలలోని యావృతములం దన్నియును నక్షరము లుండవు.

"తొలికెడి జలములతోడి కన్నుగవ
తలచి దెంచము తలకీని" యని రెండవ పాదములో దీర్ఘము (రాగము) తీయుట కనుకూలముగా అక్షరములు జారిపోయినవి. పండితుల కీర్తనలు 'నిబంధ పదవు' నిండుమ సాధించుకొనుటకై నిండుగా నక్షరములు నింపుకొనును. తొలి దినములం దీ లక్షణమధికముగా గానుపించును. యక్ష గానము లందలి యర్ధ చంద్రికలు, త్రిపుటలు, ఏకతాళములు, అక్షరములతో

పిటపిటలాడుటయే దీనికి నిదర్శన మనుకొందును. అన్నమయ్య ప్రథమ సంకీర్తనాచార్యుడు. మఱియు పదకవితా పితామహుడు. ఆయన మనుమడు చెప్పినట్లు అన్నమయ్య "సంకీర్తనా పరిశుద్ధిన్......చేయబూని"నాడు. ఈ పరిశుద్ధి స్వామివారి కంకితము చేయుటచే సగమును, పూర్తియైన నిబంధ పదమును మలచుటచే కడమ సగమును సాధింపబడినదని నమ్మెదను. పదచ్ఛందోరీతి నతిక్రమించిన పొట్టి పాదములు దేశి ప్రభావమే యని యనుమానించి చెదకి వానికే యిట "దేశి వరుసలు"గా పేర్కొనుచున్నాను.

తలుపు దగ్గరి పాటలు అన్నమయ్యగారి కాలము వరకు తెలుగులో (తమిళము నుండి) ధారాళముగా ప్రవేశింపలేదు. "అనుమప్మ కేమైన లంచ మిమ్మనవో, శుకవాణి తలుపు మూసుక తియ్యదు" పాటలో వీని సూచన కొంత గలదు. ఐనను "కలికి కవాటము బంధనచేసిన కారణమేమే లక్ష్మి"యను తలుపు దగ్గరి పాటల వరుసలు "బలువగు కర్మము లివి వో జీవులకా, ప్రారబ్ధంబులు సంచితంబులును" వంటి పాటలందుండ సేయున్నవి. "చింతించకుమీ శివుని వైరిచే చిక్కి వడకుమీ వో మనసా" మున్నగునవి యిట్టి వరుసలే.

అన్నమయ్యగారు కోలాట పాటలు కూడ రచించినారు. పాల్కురికి సోమనాథుని "కోలాట గొడియు", "కోలాట" పదములు చూడ కోలాట పదు నాల్గవ శతాబ్ది ప్రారంభమునకే ప్రచారమందినటుల తెలియుచున్నది. కాని తక్కిన నృత్య భేదములను వర్ణించినంతగా కోలాటలను సోమనాథుడు వర్ణింపకుండుట బట్టి కోలాట నాటికి నృత్యముగా రూపొందలేదేమో యనిపించును. అన్నమయ్య పాటలలో "కోలాట" యను పదము లేకున్నను కోలాటపాటలతో సంపూర్ణ సామరస్యము గల పాటలను బట్టి యవి కోలాటపాటలై యుండునని యూహించితిని. నా యూహామునకు గల కారణము లివి. నేటి పాటల పుస్తకములందీనాటి కోలాటపాటలెన్ని యోగలవు. ఈ పాటలు నాటినుండియు నేటివరకేమాత్రము మారలేదని నొక్కి చెప్పజాలము. కాని ముఖ్యలక్షణములు మాత్రము తక్కిన పాటలందు వలెనే వీనిలో గూడ చెదరకుండనే దిగివచ్చినటుల చెప్పవచ్చును. "గొల్లవారి వాడలకు కృష్ణమూరితీ, నీవు, ఏమి పని కొచ్చినావు కృష్ణమూరితీ" యను పాటయును "శివ శివ మూర్తివి గణనాథా, నీవు, శివుని కుమారుడవు గణనాథా" యను పాటయును, "నామాట వినవమ్మ కోవెలా, ప్రాణనాథుని తేవమ్మ కోవెలా" యను పాటయును కోలాట పాటలు. ఈపాట లన్నింట చతురశ్రగతియే కానవచ్చుచున్నది. రెండుపాదములకు గలిసి యెనిమిది

యావృత్తము లున్నవి. రెండవ [illegible] చివర సంబోధనము లున్నవి. మొదటి పాదములో చివరి యావృత్తము "[illegible]" యని నాలుగక్షరముల కాలములో పాడుకొనవలెను. రెండవ పాదములో నాలుగవ యావృత్తమునకు సాహిత్యాక్షర మొక్కటే. దీని నాలుగక్షరముల కాలములో పాడుకొన వలెను. ఉపదేశములు [illegible] [illegible] వివరించినట్లుండును. అన్నమయ్యగారి పాటలలో (కీర్తనలు, [illegible] సంకీర్తనములందు) ఇట్టి పాట లెన్నియో కలవు. ఉదాహరణకై

"[illegible] [illegible] [illegible] విఠ్ఠలమూరితి, కీవు,
[illegible] మాయామ విఠ్ఠలమూరితి" యను పాట దీసి

కొనుడు. ఇటులే [illegible] [illegible] [illegible] యను కీర్తన నామములును, [illegible] [illegible] [illegible] నామములు పాదాంతములందు సంబో ధనములుగా [illegible] అన్నమయ్యగారి [illegible] పాటలెన్నియు [illegible] పాటలే. '[illegible]' యను పాటలో [illegible] [illegible] [illegible] కలవు. మఱియొక [illegible]. [illegible] [illegible] పాదాంతము [illegible] [illegible] నియమములేదు. "[illegible]" "[illegible]" "[illegible]" "సంసారము" "[illegible]" "[illegible]" "[illegible]" "[illegible]" "మంగళము" "[illegible]" "[illegible]" [illegible] ప్రతిపాద మంతమున పాటలు [illegible] కోలాట [illegible]. [illegible] అన్నమయ్యగారివి మాత్రము చతురశ్ర గతి కోలాట పాటలే.

నాచన సోమనాథుడు, [illegible] [illegible] అన్నమయ్య [illegible] ఒకటి రెండు చక్కని యుదాహరణములు కలవు. వసంత విలాసమందలి పంక్తులనుబట్టి వెన్నెల రాత్రులందు [illegible], మఱియు రమణుల పాటల మేళవింపుతో జాణలు మెచ్చునది ఆనాటి జాజరపాట. శ్రీనాథుని కాలమున వారుణీరసాస్వాదమదాతిరేకమున చంద్రికలు గాయు వీథుల కనకపేటలు మీటుచు భీమనాథుని జాతర [illegible] అంగనలు పాడినది జాజరపాట. ఈ రెండును జాజర యనగా నేమిటో యర్థము తెలియరాదు. అన్నమయ్యగా రొక పాటలో "పులకల మొలకల [illegible]తెరలెను కడుం చలిగొని చల్లకు జాజర" యను మాటలచే జాజరయనగా నెద్దియో చల్లెడు పదార్థమనియు, మఱి యొకచో "సంకు దుందుంబుల జాజర" యను మాటల చేతను జాజర యనునది పాడి యనియు "పుప్పొడి జాతగ" యను మాటలచే కస్తూరి, గందవొడి,

పుప్పొడి మున్నగువాని పోడి జాజర యనియును తెలియుచున్నది. తెలంగాణమున "కాముని పున్నమ" సందర్భమున "జాజరాడుట" పరిపాటియేగదా. రంగులు చల్లుకొనుట, కుంకుమ బుక్కగులాలు చల్లుకొనుట, ఈనాటికిని గలదు.

పాల్కురికి చెప్పిన 'ఆనంద పదము' రూపమెట్టిదో తెలియరాదు. "వెన్నెల పదము" లు "వెన్నెలా" యను మాటతో నంతమగు చరణముల పాటలో లేక వెన్నెలలో విలాసముగాపాడుకొను పాటలో తెలియరాదు. తెలంగాణమున కాముని పున్నమ సందర్భమున బాడు కొన్నిపాటలందు 'వెన్నెయ్యలో' యని చివర నుండును. అన్నమయ్య వెన్నెలలో "అల్లో నేరెళ్లో" పాడుటను విలాసముగా పేర్కొనెను.

"వెన్నెలపట అల్లో నేరెళ్లో
వొయ్యన పూసెడి పున్నమలో"

యను చతుస్రగతి పాట 'అల్లో నేరెళ్ళ' కుదాహరణము. తెలంగాణమున అల్లో నేరెళ్ళపాట లధికముగా పాడుదురు. అల్లనేరళ్లు అల్లోనేరళ్ళుగా మారినదని నా నమ్మకము. నేరళ్ళు రెండు విధములు. తెలంగాణమున ప్రసిద్ధమైనవి—పెద్దవి—మంచి నేరళ్ళు అల్లనేరళ్ళందురు. చిన్నవానిని కుక్క నేరళ్ళందురు. కొన్ని ప్రాంతములందు కుక్క నేరళ్ళనే కాకి నేరళ్ళందురు. అల్లనేరేడ యనగా ప్రసిద్ధమైన [illegible] యని యర్థము. ఈ మంచి నేరేడు పండు ఏయే గేయముల కెక్కెనో తెలియరాదు. 'ఉక్కొల్లో' 'లొక్కొల్లో' యను పదాంతపదములు గూడ అల్లోనేరళ్ళ వరుసపాటలే. "కలుపు తియ్యం పొమ్మంటారా, చేను బలుపు చూపింపమ్మంటారా" యను కర్షకగీతమునకు "అప్పు వైన నియ్యరే యమ్మలారా నే, నిప్పుడు పాడికి దెచ్చెనదే అమ్మలారా" యను అన్నమయ్యగారి పాటలందు. దశావతారములపై పాడిన సంకీర్తనములు గలవు.

"చందమామ రావో, జాబిల్లి రావో, మంచి
కుందనపు పైడికోర వెన్నపాలు తేవో" యనునది పిల్లలపాట వరుస.

ఆదేసి 'కట తక' ఆవృత్తుల పాదములతో

"అంతట రాములవారూ, అంగన సీతను గూడీ
సంతస మందుచు వేగా, స్వపురమునకు చనుదెంచి" యను స్త్రీలపాట వరుసలో అన్నమయ్యగారు రచించిన

"సత్యము సేయగవచ్చును, సర్వేశ్వర ఈ మాటకు
నిత్యము నీవే యెరుగుదు, నేనేమి యెరుగ జుమీ" యను పాట కలదు.

"తందనాన అహి తందనానె పురె
తందనాన భళా తందనాన" యను విలాస నృత్యపుపాట యొకటి కలదు. క్రీడాభిరామ మందలి "తందాన లమ్మయ్యకున్" అను మాటల వలన తందానలు కూడ గొబ్బిళ్ళకు వలెనే పూజలకు రూఢిపదము లైనట్లు కానబడును. తెలుగుదేశమం దంతటను నేడు వినబడు తందాన పదము లిందుకు సాక్ష్యములు. కాని పైన పేర్కొన్నది తందనాలాట విలాస గేయము. చేతులు తట్టుచు పాడునట్టిది. "వాడు తాగి తందనాలాడు చున్నా"డను మాట దీని వలననే పుట్టిన దనుకొందును.

అన్నమయ్యగారి ఏలలు నా కంట బడలేదు. ఏల పదముల ప్రశంస సంస్కృత సంగీత గ్రంథములందు కలదు. "ఏలలు వెట్టుచు నింపు సొంపార బసవపురాణమును జదివెడువారు పాల్కురికికాలమున నుండిరి. కీ. శే. వేటూరి ప్రభాకరశాస్త్రిగారు "అప్పా రావోయి, ముద్దులయప్పా రావోయి" యను దాని ఏల పదమున కుదాహరణముగా నిచ్చిరి. కాని యది ఏలకాదు. రుద్రకవి సుగ్రీవ విజయములోని

"భాను వంశమూర కుట్టి - దానవ కామిని గొట్టి
మౌనివరులు సన్నుతింపగా - ఓ రామచంద్ర
పూని మఖము నిర్వహింపవా ?" యనునది ఏలపదము. ఇది "తకకిటతక" యను గతిలో సాగిపోయునది. యాగంటివారి ఏలలును, యక్ష గానములందలి ఏలలునుకూడ ఇటులనే యున్నవి. తాళ్ళపాక చిన తిరుమలా చార్యులు సంబోధనమును మించి ఏల లక్షణ మేమియును చెప్పలేదు. "అప్ప" యన్న పైపాటలోని సంబోధనము మాత్రమే దాని నేలగా చెప్పుటకు చాలదు. తక్కిన యేలలతో దాని కెట్టి పోలికయును లేదు. ఏలల నిర్మాణము అన్నమయ్య అభిమానించిన నిబంధ పదముల నిర్మాణమున కందక పోవుట చేతనే కాబోలు ఏల లాతని రచనము లందులేవు. ఐనను ఈ విషయ మింకను సూక్ష్మముగా పరిశీలింప దగినదే. అన్నమయ్యగా రెన్నియో విధముల దేశి పదుసలందు కీర్తనములు రచించిరని చెప్పుటకు మాత్రమే ఇట కొన్ని యుదాహరించితిని. ఇంకను ఎన్నియో దేశి పదుసల నాతడు చేపట్టియున్నాడు. వాని నన్నింటిని దడవినచో విస్తరమగునని విడుచుచున్నాను. ★

(జూన్ 28, 29, 30 తేదీలలో తిరుపతిలో జరిగిన విద్వత్సభలో చదువబడినది.)

కవిత:

మనవి

— శ్రీ వజ్రపాణి

నీవొక అప్సరోఽంగన, వనేక విలాసము లొల్కఁబోయు చు
న్నావు, చలద్దృగంతముల నన్ దిలకించితి వొక్కసారి, నీ
భావము లాదృగంతముల వైఖరిలో లవమాత్రమైన నా
భావన కందలేదు— నను పామరు డందువటే? తలోదరీ!

నీవొక అప్సరస్సతివి, నేనొక రాక్షసమూర్తి నేమొ? దే
వీ! వరమిచ్చి మెచ్చితివి; విభ్రమ చిత్తుడనై ప్రమోద రే
ఖావధి దాటులోపలనె కన్నులు విప్పితిగాని, నిన్ను, బా
ష్పావృత దృష్టియుక్త నయనాంచల సీమలలోన గంటినా?

చూడు! ప్రపంచమే క్షణిక సుందరతా నిలయమ్ము, దాని వె
న్నాడిన మృత్యు వెన్నడు గనంబడ, దీ తనుయష్టి యెన్నడో
మాడును బొగ్గుగా, అపుడు మండెడు నా చితిచెంత వంతతో
గోడున నేడ్తువో?—వినుటకున్ జెవులుండునటే శవాలకున్?

మానవ జీవితాలకె ప్రమాణములేదు; మదీయ దేహమం
దీ నవయౌవనమ్ము నశియింపదటే? శిలలున్ నశించునే!
సూనశరుండు మాత్రము ప్రసూనము లావలవెట్టి నిద్రవో
డా? నను తద్ వయస్సునను డాసిన నేమిఫలమ్ము కల్గునే?

వలదీ మంకుతనమ్ము; యౌవన దశా ప్రారంభవేళా సము
జ్జ్వలదచ్ఛ ప్రణయామృతమ్ములును, స్వేచ్ఛావాయువుల్ గ్రోలి, వే
ల్పుల పూదోటల సంచరింతము; వయఃపుష్పాలు వాడంగనే
విలసించన్ ఫలమేమి? తొందరగ రావే! భావవీణాధ్వనీ!



పెళ్ళి - ప్రేమ

— శ్రీ గుమ్మూరి సీతారాం

ఆకాశంలో చంద్రుడు [illegible] పోతున్నాడు. చల్లనిమబ్బులు రాజుగారి పక్కనే చిత్రాల్లా ఉన్నాయి. [illegible] తరంగాల వెన్నెల ధ్వనులు అతిపాతికా [illegible] వినిపిస్తున్నాయి.

అతను మంచంమీద కూర్చుని ప్రకృతిని పరిశీలిస్తున్నాడు. [illegible] అలా ఎందుకు మారిపోయాడు. అతనికే అర్థం కాలేదు. ఒకనాడు ఎలా ఉన్నాడో - ఈనాడు ఎలా మారిపోయినాడో! [illegible] అతనికేమీతోచలేదు. ఆకాశంలో [illegible] మబ్బుల్లా, [illegible] అభిప్రాయాలు మారుతుంటాయి. కాని ఈ ఆలోచనలు మారవు!

మడిచిన [illegible] పట్టుకొని [illegible] ఉన్నాడే కాని ఉన్నచోటే ఉంటున్నాడు. [illegible] తీసి పుస్తకం మూసేస్తున్నాడు. కళ్ళు [illegible] కాని అతని కేమీ అర్థంగాలేదు. [illegible] వినిపించే [illegible] జరిగిపోతున్నాయి.

బాగా అలసిపోయినాడు. [illegible] జారిపోతూనే ఉంది. [illegible] ఆలోచనలు చెదిరిపోయినవి. [illegible] మంచంమీద వెల్లకిలా పడుకొన్నాడు.

మరో నిముషంలో ప్రకృతి అంతా అంధకారమయమై పోయింది. చంద్రుడు ఎక్కడున్నాడో కనిపించడంలేదు. ఆయనలో ఆలోచనాపరంపరలు ఎడతెగకుండా ముసురుకుంటున్నాయి.

ఆనాడు సాయంకాలం గడ్డం గీసుకొని, చక్కని బట్ట లేసుకొని కూచున్నాడు. చకోర పక్షిలా రెప్ప లార్పకుండా చూస్తున్నాడు. కానీ తీరా ఏమైంది ? ఆమ రాలేదు. ఆయనలో వేయితేళ్ళు పాకిన ట్లయినది. ఏదో అగ్నిపర్వతం బ్రద్దలైనట్లు పాలిపోయింది ముఖం. పాపం శిలావిగ్రహంలా కూర్చొండిపోయాడు.

ఒనాడు అమంటే అను వదార [illegible] చేసాడు. [illegible] చూడటానికి, [illegible]గా ఉండేది. పెళ్ళి కావటానికి [illegible] సంవత్సరమైనా [illegible] ఉండేది. [illegible] మహోన్నత [illegible]. తనవాళ్ళు చాలామంది [illegible]. [illegible] వాటి [illegible] ఎక్కువ పట్టింపు తీసుకోలేదు. [illegible]! [illegible] ఉంటూ ఉండే మాదిరి సంతోషించాలనీ మనుమన్నీ, మనుమరాలినో ఎత్తుకొని సంబరాలు పడాలనే ఆరాటం మాత్రం గడియారంలోని ముల్లులా కదులుతూనే ఉండేది. ఏం చేస్తారు? కన్నారు - పెంచారు - పెళ్ళిచేశారు. కాని వారి ఆశలు ఆశలుగానే ఉండిపోయాయి.

ఆమె ఎన్నిసార్లు ఆయన్ని పలుకరించాలని శతవిధ ప్రయత్నాలు చేసింది. కాని ఆయన ఎంతో నిర్లక్ష్యంగా ఉన్నాడు. ఒక్క చూపైనా చూడ్లేదు. ఆమెలో అవమానాన్ని కలిగించింది. మొక్కులు పెట్టుకొని మంత్రాలు కట్టుకొన్న హృదయంలో మొదటిరాత్రే నిప్పులు చల్లినట్లయింది.

ఆమె చదువుకొంది. ప్రేమించి పెళ్ళి చేసుకోవాలనె అంబరాలు చుంబించే కోరికల భవనను కట్టుకొంది. తన స్నేహితురాళ్ళంతా అట్లాగే పెళ్ళి చేసుకుంటారని నమ్మింది. తాను అట్లాగే పెళ్ళిచేసుకొని సుఖపడ్డట్టు కలలు కన్నది. ఆ రాత్రి ఆమె మనసులో అనుకొంది. ఒక్కసారే పరిస్థితులు తారుమారై పోయినవి. పోనీ పెళ్ళిచేసి ప్రేమించుకొంటారని హృదయ పూర్వకంగా ఆశించింది.

నగ్గరారింటి నుండి ఎంతో సంతోషంగా ఉత్సాహంతో ఉరకలు వేస్తున్న కోర్కెలతో అత్తగారింట్లో కాలుపెట్టింది. భర్త పట్టణంనుండి ఎప్పుడు వస్తాడో నని వేయికళ్ళతో ఎదిరి చూసేది. తనమీద ఆపాసైన దయరావాలని వేయి దేవుళ్ళకు మొక్కింది. తాను నాగరిక స్త్రీ అన్నమాటే మరచిపోయింది.

పట్టణంలో చదువుకొంటున్న భర్తకు ఉత్తరం రాయాలని కలం కాగితం తీసేది. ఏమి వ్రాయాలనీ, ఎలా వ్రాయాలనీ ఆలోచించేది. తాను చదువు కొంటున్న రోజుల్లో మిత్రురాళ్ళకు వచ్చిన ప్రేమలేఖలు చూస్తుండేది. అది జ్ఞాపకం రాగానే ఉత్తరం పూర్తిగా వ్రాసేది. కవరులో పెట్టేది. అడ్రసు వ్రాసేది. అంతే! ఇట్లా సగం వ్రాసి, పూర్తిగా వ్రాసి కవరులో పెట్టిన ఉత్తరా లన్నీ జ్ఞాపకాని కొస్తే కళ్ళముందు బాకుమొనలు జిగేల్‌మన్నట్లనిపించేది. ఉత్తరాలు వ్రాస్తే ఆయనమనసు మారొచ్చు. కాని అవి కష్టం చాలక స్నేహితు

[illegible] అతను నిప్పులు చెరిగే [illegible]
[illegible] కన్పించింది. [illegible]
[illegible]

ఆ [illegible] వెళ్ళాలనుకున్నాడు. [illegible] చేశాయి. [illegible] మూ-[illegible] మూ గారి [illegible] పోయాయి. [illegible] లోపల [illegible] ఉంది. [illegible] నాలుగు [illegible] [illegible].

ఎంత నిర్దయుడు. [illegible] ఆ [illegible] మీదే [illegible]. ప్రేమించి పెళ్ళి చేసుకోలేదు. పెళ్ళి చేసుకుని ప్రేమించలేదు. ఏం [illegible]?

అంత [illegible] [illegible]. [illegible] ఆ [illegible] [illegible]. [illegible] అనుమానా[illegible] ఆమె [illegible]. అలా భావించని వారికి [illegible], అంతరాత్మ అంగీకరించలేదు.

[illegible] వెళ్ళిపోయింది. అప్పటి నుంచీ [illegible].

అల్లా దినాలు [illegible]. ఆకాశంలో మేఘాలు [illegible]. మెరుపులు [illegible]. అతను [illegible] పోయాడు. ఆమె [illegible] [illegible].

[illegible] చూస్తున్నట్లనిపించింది. ధారాపాతంగా కురుస్తున్న వర్షం [illegible] ఆశ్రమంలోనే [illegible] మనిపించింది. [illegible] ప్రకృతి [illegible] పాట [illegible] ఉంది. వానచినుకులు [illegible] పిలుస్తూ అతడు వెళ్ళిపోయాడు. ఆ సమయంలో అతన్ని ఎవరయినా చూస్తే పిచ్చివాడంటారు. నిజానికి [illegible]. అతను ప్రేమించడానికి వెళ్ళున్నాడు తాను పెళ్ళాడిన అమ్మాయిని!

ఉమరు ఖయ్యాము :

ప్రపత్తి ప్రశంస

— 'స్ఫూర్తిశ్రీ'

నరకము స్వర్గముల్ విరచన మ్మొనరించె ప్రపత్తిపద్మ! ఈ
స్వనము భవత్సరాగము ప్రసాదము మూలముగా ననాదినే;
ఇసుకుగనుండె స్వర్గము దేనటు నిల్పఁగలేవు గాన నా
తెఱపున స్వర్గముం గనమి తీరును దివ్యము నింపుసొంపుగా.

రెండు జగమ్ములందు ప్రసరించెను సజ్జనకాంతిదీప్తి; నీ
వుండెడు నీ వెలుగు స్వర్గము; యుష్మదుదార మహత్త్వ హాస్య సం
స్నుండెడి నా శుభోదధిని; స్తుతింతును నాథ! నమ్ముమా! కనల్
రెండు ప్రకాశముండెను నభస్థలిగా నిను గాంచు వాంఛపై.

నీ గుణనీయపూర్ణ మహనీయత నీటితె కాంతితో వెలుగో
వాగ్విహార గోష్ఠికమ్ము లభినందనము ల్గావించి యరి వచ్చి
రాగతలైరి యస్వరస లంచితకీర్తి జనార్చనీయులై
సాగెదవీవు ధీవపుష సారసు సద్మము నీవె కావుటన్.

కడచె మహోన్నతస్థలుల కామణికమ్ములు నీ మహాముల్;
విడివడఁజేసి చెప్పెదవు విశ్వవిధాయకుడైన స్రష్టనే;
ఉపమని రెండుముక్కలుగ నుంతువు; మాపెను మబ్బు-ఒక్కటే
గడితప్రవేలుచూపున నఖండముతో గదా చాకచక్యముల్ !

నీనామమ్మున రాజ్యమున్నతము నిక్షిప్తమ్ము కానున్నదో
యీ! నీలాంబర మాత్మవిగ్రహముతో యిష్టాసనమ్మౌను నీ
కానాడీవు సమస్త మానవులు నైక్యమ్మొంది సేవింపగా
నౌనీమాటను మానసించి తగు సౌహార్దమ్ము సంధింపుమా ?

నీ చెలికాండ్రు నీవరిని నిల్వగ, చేరగనీరు నన్ను; నీ
యాచనచేయు సాహసమెయి నడ్డములన్నియు దాటినాను; నా
లోచనముందు నీ కిరణలోకము పేరిచి చూపి తాత్మలె
న్నోచరియింప నీకొరకు సుస్థిరతన్వైఖరి జ్ఞానభాస్కరా?

నీ యలక్ష్యమే మాకునై నిలచియున్న
వేలకొలదిగా నెగసెను విగ్రహములు;
నీ మహాశ్రితుడు భయాదు నిరతకాంతి
పంపరుంటను నీ శారసాటగాంగ.



ఉబుసుపోక

— 'పంఫూరావ్'

'రమణీయార్థ ప్రతిపాదక శబ్దః కావ్యం' మని జగన్నాథుడు పన్నాడు' అన్నాడు. 'నాకు ఇంతవరకుండే తెలుసు. ఈమాత్రందానికి జగన్నాథుడు గావాలా' అని నొప్పుకున్నాడు యాజులు. 'మనం గొప్పవాళ్లం గావాలంటే, ఎవటివాళ్ల గొప్పని మెచ్చుకుంటూ ఉండటం కాదు, తప్పులెన్నుతూ తుంచివేస్తూ వుండాలి' అనేదే మా యాజులు సిద్ధాంతం. తన పెన్నకోకవ శతకం మినహాయించి ప్రపంచంలో ప్రతి పుస్తకంలోను, ప్రతి పద్యంలోను అతనికి తప్పులే కనబడుతూవుంటవి. 'ఫలానావాడు చాలా గొప్పకవి' అని ఎవరన్నా మనం వాగితే మా యాజులు 'అంతా అలవాటులో వుంది. అలవాటు చేస్తే అందరికీ వస్తుంది' అంటూవుంటాడు. ఎవటివాళ్ల గొప్పని ఒకపట్టాన అంగీకరించక పోవటమే అతని విధానంలో రహస్యం.

నిన్న సాయంత్రం యాజులు పేపరు చూస్తూ ఎదురుమొహం వేసు కూర్చున్నాడు. నన్ను చూడగానే ఎలికపిల్లి పైద జంగురుపిల్లి దూకినట్టు దూకి 'చూడవయ్యా నువ్వేదో ఆధునికులు కవులంటావు. ఇదసలు కవిత్వమేనా అంట. ఇలాంటివన్నీ

మీకు బాగానే వుంటయ్యి. మేం రాశే శతకాలే మీకు నచ్చనివల్లా' అన్నాడు. 'ఏమిటీ గోలంతా' అంటే బయటపెట్టాడు. "కుక్క పిల్లా, నిప్పుపుల్లా, సబ్బుబిళ్లా" అనే గీతం అతనికి నచ్చలేదుట. ఉదాత్తమైన, గంభీరమైన శబ్దాలుండాలట గాని నిప్పుపుల్ల, సబ్బుబిళ్ల అని రాయకూడదుట. ఉదాత్తత వస్తువుమీద, శబ్దంమీద ఆధారపడి వుంటుందా? ఉదాత్తత అనేది చెప్పేపద్ధతిలో వుంది. మహోత్తమమైన విషయాన్ని హీనపదాలతో చెప్పవచ్చు. అల్పమైనవాటిని అత్యుత్తమ పదాలతో వర్ణించవచ్చు. అందుచేతనే [illegible] "హీనం అనుకొని వస్తువుల్ని నిరసించకూడదు. వస్తువులో ఏముంది? [illegible] చెప్పటంలో వుంది" అంటున్నాడు. "కాదేదీ కవిత కనర్హం" అని ప్రకటిస్తున్నాడు. "[illegible]" చూసి, వాక్యంచే [illegible] మంటున్నాడు.

పూర్వకవులకు, పండితులకు ఒక భ్రమవుండేది. రాజులు, దేవతలు మొదలైన అధికులను గురించి చెప్తేనే ఉదాత్తత సిద్ధిస్తుందని వాళ్ల పిచ్చిభ్రమ. అంటే వాళ్లు వస్తువులకేగాని శిల్పానికి ప్రాధాన్యం [illegible]. మట్టనే [illegible] కరవిస్తున్నారు; శిల్పాన్ని విస్మరిస్తున్నారు. [illegible] చెప్పటంలో వుంది. "సీత [illegible] సీతాదేవి [illegible] [illegible] [illegible]" అన్న [illegible] ఉదాత్త ప్రవృత్తి కాదా? '[illegible] తెస్తు [illegible] నేను [illegible] మనుండ, నా [illegible] ఎవ్వరికో నడిపి [illegible] ' [illegible] ఉదాత్తత వచ్చిందా? వస్తువు, శబ్దాలు కల్పి ఉపకరణాలుగా [illegible]. [illegible] తయారు చేస్తాడు అనేది [illegible]. [illegible] తీసుకొని చేతగాని [illegible] చేసిన [illegible] [illegible] కాళిక [illegible] [illegible] [illegible]. అయితే వస్తువుల్లో భేదాలు లేవా? వస్తువుల్లో భేదాలున్నాయి. [illegible] ఆ భేదాలు కావ్యప్రపంచంలోనివి కావు. వ్యవహార ప్రపంచంలోని [illegible], భేదాలు కావ్యప్రపంచంలో కూడా అలాగే వుండవు. కవి వస్తువులన్నిటి సంబంధాల్ని కొత్తగా మారుస్తాడు. అందుకే ఆనందవర్ధనాచార్యులు 'అపారే కావ్య సంసారే కవిరేవ ప్రజాపతిః' అని సెలవిచ్చారు. వ్యవహార ప్రపంచంలో 'కుక్క పిల్లా, నిప్పుపుల్లా, సబ్బుబిళ్లా' చాలా అల్పవస్తువులే కావచ్చు. కాని భావనాప్రపంచంలో ఈ వస్తువులన్నిటికీ [illegible] స్థానముంది. కావ్యజగత్తులోనను [illegible] వున్నవి వాస్తవమే. కాని వ్యవహార ప్రపంచంలోని ప్రతి వస్తువూ కావ్యజగత్తులో పునః సృష్టించ

పడుతోంది. కని మనోభావాన్ని బట్టి ఆ [illegible] నిర్ణయించబడతాయి.
నిజమైన [illegible] ప్రతి[illegible] [illegible] అన్ని[illegible],

[illegible]

'అయితే [illegible] 'అన్నాడు [illegible] ఉపన్యాసం [illegible] [illegible]దేముంది? [illegible]. ఉదాహ్రణ, [illegible] వాక్యం [illegible] అర్థాన్ని ప్రతిపాదిస్తుంది. అప్పు[illegible]. అయితే [illegible] అనే [illegible]? [illegible] మేనా! [illegible] ప్రశ్నతే! [illegible]. అసలే ఎంటివాళ్ళని [illegible] [illegible] [illegible] [illegible] [illegible] అన్నా [illegible] [illegible] [illegible] [illegible] [illegible] నిజం. [illegible]!

నాలో నేను

— శ్రీ పొట్లపల్లి రామారావు

[illegible] కొంత [illegible] నాటిక [illegible] ఒకసారి [illegible] నాటికలు తెలి[illegible] ...

[illegible] Unattached [illegible]

[illegible] పోగా [illegible] నిగ్రహం అలవరచుకుని కలం ముట్టు[illegible]. [illegible] పట్టించుకో. అది ఎంతబాగా [illegible] అంత [illegible] శక్తి వంతంగా ఉంటుంది. [illegible] తేవా [illegible] నివే రాయకు. రచన కోసరం [illegible] రచనలు సృష్టికావు.

నీ వాక్కు మధ్యరకపు [illegible].

కాని యిది నీవింకా గుర్తించ లేదు.

నీ వ్యా[illegible] సత్తాను, శక్తిని, ప్రజ్ఞను నిశితంగా పరిశీలించుకోలేవు.

నీ వ్యక్తిగత స్థితిని గుర్తించలేకపోవడానికి కారణం?

ఎందుకంటే నీ[illegible] నీవు [illegible], భ్రమపెట్టుకున్నావు. నీ [illegible] ప్రతిభావంతుడవని కాదు. కాని [illegible], సాధనతో, అనవరత వ్యవసాయంతో ప్రతిభావంతుడివి కావాలనే [illegible], ఆశ.

టాల్‌స్టాయి, గోర్కీ, షేక్స్‌పియర్ [illegible] రచయితవు, విశ్వ రచయితవు కావాలనే కోరిక, [illegible].

ఆ ఆశ, ఆ కోరిక, ఆ [illegible] నీలో సాంద్రంగా ఉంది. అందుకే [illegible] [illegible] అవుతుంది. అది నీకు [illegible] ప్రతిభా[illegible] అసాధారణ కృషి ఆరం[illegible]. రాసేదే [illegible] రాయడం, ఆలోచించేదే [illegible] ఆలోచించడం, తీవ్రంగా ఆలోచించడం, నిశితంగా ఆలోచించ[illegible]—[illegible] ఉంది నువ్వు ఆలోచించటము. [illegible] ప్రతిభా[illegible] ఎంతో అవసరం. [illegible] రచన [illegible] ప్రతిభా [illegible] ప్రతిభ; [illegible] అయినా నీవు, నువ్వు ప్రతిభాపూరిత [illegible] పట్టి పట్టి [illegible]?

[illegible] ఉత్తమ, మధ్యమ, అధమ [illegible]. అంగీకరించే స్థితిలో లేవు. నీది ఓ మధ్యస్థపు ప్రతిభ అని అంగీకరించడానికి నీ అహం ఒప్పుకోదు. ఒప్పుకుంటే నీ ఉత్సాహాన్ని [illegible] కూలిపోతాయి.

యిన్నిరోజుల నుండి నీవు ఓ అసాధారణ రచయిత కాబోతున్నాననే భ్రమపైన నీ ఆశాసౌధాన్ని నిర్మిస్తూవచ్చావు.

ఆ తృష్ణ, ఆ ఆశయమే నీ **Timid Nature** కు ఓ సూత్ర బలాన్ని, శక్తిని, చైతన్యాన్ని, ఆశను, ప్రోత్సాహాన్ని, ప్రేరణను కలిగిస్తువచ్చింది. కాని ఎన్ని ఆశలు, ఎన్ని భ్రమలు కలిగించుకున్నా నీవొక మధ్యరకపు రచయితవని అంగీకరించక తప్పదు. పోగా రచయితకు ప్రేరణశక్తులు ఎన్నో రకాలుగాఉంటాయి.

నీవు ప్రథమములో నీ పరిసరాలతో ప్రేరితుడవై: దీనుల, దరిద్రుల [illegible] ప్రేరితుడవై రానీ, పాడుప. [illegible] ప్రభావితం చేయుచుంటేను. [illegible] కరుల కొరకు [illegible] ఎందుకంటే [illegible]. అది ఎప్పుడు పతనానికి [illegible].

[illegible] మూలు [illegible] ఆశ్రయించవలసి [illegible] ఉంది.

Romain Roland [illegible] ఒక నిర్ణీతకాలంవచ్చిన [illegible] ఆశ్రయించవలసి వస్తుంది. నీ అవస్థకూడా అం[illegible] అయింది.

[illegible] అయినా, [illegible] అయినా, [illegible] జంగా వచ్చినప్పుడే అది ఆకర్షవం తంగా ఉంటుంది. [illegible] ముపట్టి పోతున్నావు.

[illegible]...... [illegible] రాయడం......

[illegible] రా[illegible] ప్రతిభావంతంగా ఉండదు. దేనికైనా [illegible] ప్రయ[illegible] రాదు. [illegible] అది [illegible] జంగా ఉండదు. [illegible]

[illegible] కోవడానికి [illegible] లేకపోయినా నీవుమధ్య [illegible].

ప్రపంచములో [illegible]. [illegible] వికాసానికి, ఉన్నత సంస్కారానికి కూడా [illegible] అవసరమేమో !

నీవు ఈ ప్రయాణంలో ఉన్నావేమో ! నీవు యింకా కొన్ని మైలురాళ్లు దాటవలసి ఉందేమో !

నీ మీద నీవు పెట్టుకొన్న తీరిపోని అడియాసలన్ని వదులుకో ! స్వేచ్ఛగా, సహజంగా, నీవు చేయగలిగిందేదో చేయి.

అహంకారము ఎప్పుడూ వాస్తవికతను గుర్తించడానికి అడ్డుపడుతు ఉంటుంది. అహంకారాన్ని, అడియాసలను తొలగించుకొని నీ సత్తాను చూచుకో; సత్తానుమించి పనిచేయపోతే ఎన్నటికైనవిఫలత్వం, నిరాశ తప్పదు. ముఖ్యంగా నీసత్తాను ఎరుగక నీవు వర్తిస్తున్నావు.

నీవు ప్రతిష్ఠాపించబడవు కావు.

నీ ప్రతిష్ఠాపించబడిన నావాలనే నీలోని గాఢంగా ఉంది.

అదే నిన్ను భ్రమలో పెనుగులాడుతుంది.

భ్రమల నుంచి వాస్తవికతలోకి నీవు జీవితాన్ని నిర్మించు.

* * * *

నీవు దీక్షగా రాయడానికి పూనుకున్నావు.

అది చాలా అభినందించదగిందే.

కాని రచించే క్షణాలలో కొన్ని మార్పులు చేసుకోవడం అత్యావసరం.

రచించేవాడికి ముఖ్యంగా మనశ్శాంతి అవసరం.

ఆంతరంగిక విద్వేషాలను, బాహ్యవిద్వేషాలను తొలగించుకొని ప్రసన్నంగా ఉండడమే మనశ్శాంతి. మనశ్శాంతికి భంగం కలిగించేవి ముఖ్యంగా బంధనాలు. వాంఛలు! కోరికలు! వీటిని తొలగించుకొనిదే నీకు మనశ్శాంతి అనేది కల్ల! మనోనిగ్రహం కూడా కల్ల!

ఎలాగా చెప్పేది?

నీవు రాస్తున్నప్పుడు ఏ అనుమానం వస్తే వారితో వదలివేశావు.

కావిన పోయేవాళ్ళు నిన్ను పిలుస్తారు. ఆ గారి ఆలోచనలను వ్యక్తీకరిస్తారు. ఆ ఈ పుస్తకాలు చదువుతారు. పరిపూర్ణంగా ఒక తపస్సు! ఒక సాధన! ఒక కృషి, ఈ స్థితిలో నిర్విఘ్నంగా నీవు నడుము కట్టలేవు.

మానసికంగా ఒకటి ప్రత్యేక్ష నీవు రాయడానికి కూర్చుంటావు. ముఖ్య మైనవాటిని రాయడం నీలో చాలా ఉంది. ఈ లోపం సహించరానిది. అది నీ తపస్సుకు విఘ్నం కలిగిస్తుంది, నీ దీక్షను సడలింపజేస్తుంది. తుదకు నీ సాధనా నాశనానికి మూలమౌతుంది.

ఈ లోపాలు, దౌర్బల్యాలు, అన్నీ తొలగించుకొని మనస్సును శాంతి పూర్ణంచేసుకో. ఆ శాంతిలో మునిగి కూర్చుని, తుదకు రాయాలనేకోరికకూడా ఉండకూడదు.

ఏ కారణం చేతనైనా (బాగా రాయాలి! దివ్యంగా రాయాలి!) అనే కోరికలు సంపూర్ణంగా తొలగిపోతే మనసు వికసిస్తుంది.

అదెంత ఉన్నతమైన కోరిక అయినా, అది బంధనముగా మారినపుడు మనసు ముకుళించుకుపోతుంది.

కాబట్టి దేనితో బంధింపబడకు.

బంధింపబడడ మంటే నీవు కోరేదానిని పోగొట్టుకోవడం. దానిని, ఆ క్షుద్రవాంఛను సంపూర్ణంగా త్యజించు. మనస్సును ఖాళీచేసుకో. అది నీ పాదాల దగ్గరకువచ్చి వ్రాలుతుంది. అది ఎంత స్వల్పవిషయమైనా దానితో బంధన మేర్పడేవరకు అది తలపై కూర్చుంటుంది.

అసలు యథార్థంలో అల్ప విషయాలు, గొప్ప విషయాలు అంటు ఏవీలేవు. మనసుయొక్క అజ్ఞానమే, బంధనమే ఈ విభజనల చేస్తూ ఉంటుంది.

మమకారము వదలుకుంటే అన్నీ సర్వసామాన్య విషయాలే.

మమకారము వదులుకుంటేనే మనసు శాంతిప్రాప్తమై యుంటుంది.

అటువంటి ప్రశాంతావస్థయే సృష్టికి మూలకందము.

* * * *

ఎవరితో పెట్టుకోకు. దేనితో పెట్టుకోకు.

ఆకాశంతో పెట్టుకోకు, మబ్బులతో పెట్టుకోకు. ఎంతసుందరమైన వస్తువులతో పెట్టుకున్నా అది బంధనమే అవుతుంది. బంధనము ఎప్పుడూ అంతఃకరణాన్ని మలినం చేస్తుంది. ఏ సౌందర్యానికైతే నీవు తపిస్తున్నావో, ఆసౌందర్యాన్ని విలువ చెరుపుతుంది. అన్ని సౌందర్యాలకు మూలకందము ఆత్మ. కోరికతోదానిని మలినము చేయకు.

అంతఃసౌందర్యముమీద కామము తెరపడితే నీకు ఎక్కడా సౌందర్యము కనిపించదు. అసలు నీవు చూసే సౌందర్యానికి నీ ఆత్మదే.

ఆత్మను అమరంగా ఉంచాలంటే దేనికీ బంధితుడవు కాకు.

దేనికీ దాసుడవు కాకు. అన్ని స్నేహాలను పరీక్షించు, దేనికీ బంధితుడవు కాక ఈ విశ్వములో ప్రయాణం చేయడము నేర్చుకో. సౌందర్యారాధనకు అది ఒకటేమార్గము.

బయట ఏదో వస్తువులో సౌందర్యమున్నదనే భ్రమయే ఈ బంధనకు కారణం. ఈ భ్రమ విచ్ఛిన్నం కావడం ఎంతోఅవసరం. ఈ భ్రమ నిన్ను వదిలనప్పుడు సౌందర్యస్థానము అసలు ఎక్కడుందో నీకు తెలియదు. సౌందర్యస్థానము ఒకవేళ నీవు కనుక్కున్నా, భ్రమఅనేది మళ్ళీ మళ్ళీ కలుగుతూనే ఉంటుంది. ఈభ్రమయే నిన్ను పెడత్రోవల పెడుతుంది. కాబట్టి ఎన్నడు ఈభ్రమకు వశంకాకు.

సౌందర్యం హృదయంలోనే ఉంది.

[తరువాయి 43వ పేజీలో]

ప్రామాణిక పాఠ్యగ్రంథాలలో ప్రారంభిక శబ్దావళి

— శ్రీ మోమూరి సత్యనారాయణ

విద్యాసంబంధమైన విషయాలలో, ముఖ్యంగా ప్రారంభ స్థితిలో భాషకు ప్రముఖ్య[illegible] తయారుచేయబడిన శ్రేష్ఠమైన పాఠ్యపుస్తకాలు [illegible] ప్రవేశం [illegible] భాషా ప్రచారం [illegible] శాస్త్రీయ [illegible]. [illegible] ప్రాదేశిక [illegible] పాఠ్యపుస్తకాలలోని [illegible]. ఈ సూచికలను [illegible] చేయుటలో [illegible] ఈయ[illegible]. [illegible] ప్రయోగ[illegible] [illegible]. [illegible] ప్రతి [illegible] పాఠ్యపుస్తకాలలో [illegible]. ప్రారంభిక తరగతులలో [illegible] ప్రాముఖ్యం [illegible]. [illegible] ఒకే శబ్దానికి [illegible]. దీని వలన విద్యార్థులకు [illegible].

మన హిందీ ఒక ప్రాంతీయభాష మాత్రమే గాక భారత రాజభాష కూడాను. అహిందీ ప్రాంతాలలో రాజభాషగా ఉపయోగింపబడే హిందీ రూపము ప్రాదేశిక భాష అయిన హిందీభాషా[illegible]గా ఉంటుంది. 15 కోట్లకంటె ఎక్కువ మంది మాతృభాషగా గల ప్రాంతంలో హిందీ విద్యాభ్యాసానికి మాధ్యమంగా ఉన్నది. ఇతర ప్రాంతాలలో ప్రాదేశిక భాషతో పాటు హిందీకూడా అనివార్యమైన ఐచ్ఛిక విషయంగా బోధింపబడుతున్నది. హిందీ ప్రాంతాలలో ఇంతవరకు ప్రామాణికమైన పాఠ్యపుస్తకములను తయారు చేయుటకు ప్రయత్నించలేదు. ప్రస్తుత శిక్షాప్రణాళికనిబట్టి జాతీయములతో నిండిన భాషయైయుండి, వ్యాకరణశుద్ధములైన వాక్యములు గలిగి, వ్యాకరణములోని ముఖ్య విషయములను నేర్చుకొనుటకు అనువైన అభ్యాసములు

గలిగి, ఉపాధ్యాయుడు నిరాటంకముగా తన భావములను వ్యక్తపరచుటకు వీలైనవిధంగా క్రమపద్ధతిలో పాఠ్యవిషయములు ప్రతిపాదింపబడిన పుస్తకములే ప్రామాణిక పాఠ్యపుస్తకములుగా అంగీకరింపబడుచున్నవి. కాని సంపూర్ణ భారతదేశమునకు ఉపయోగపడువిధంగా ఒక ప్రామాణికమైన ప్రారంభిక శబ్దావళిగాని లేక ఒక నిర్దిష్టమైన [illegible] గాని తయారుచేయుటకు ప్రయత్నములు [illegible] జరుగలేదు.

పై [illegible] ప్రామాణికమైన ప్రారంభిక శబ్దావళిని [illegible] చేయుటలో [illegible] [illegible] భాషాభాగములకు [illegible] ప్రాంతాలలో [illegible] ప్రామాణిక [illegible] పరిశీలించారు. [illegible] గ్రంథములు [illegible] వేల [illegible] ప్రారంభిక శబ్దములు, [illegible] ఈ 25 వేల శబ్దము [illegible] 4,000 [illegible] [illegible] 4,000 [illegible] ఈ శబ్దము [illegible] వదిలి [illegible] ఈ పుస్తకములు [illegible] శబ్దములు [illegible] ఉపయోగింపబడినవో [illegible] వ్యాకరణములోని భాషా భాగములు మొదలైన విషయములను విశ్లేషణము [illegible] చూపబడినవి.

తరువాత ప్రాముఖ్యత, ప్రాధాన్యత దృష్ట్యా ఏయే శబ్దములకు ఏయే స్థానము ఈయవలయును అను విషయమును నిర్ణయించుట మిక్కిలి కష్టమైనది.

ప్రాముఖ్యత, ప్రాధాన్యతదృష్టితో ఈశబ్దముల వర్గీకరణము గావించుటకుగాను సభ కార్యకర్తలకు మరల ఈప్రయత్నములో నిమగ్నము కావలసివచ్చినది. పర్యవసానముగా 4,000 శబ్దములలోని 1,400 శబ్దములు 14 భాగములుగా విభజింపబడినవి. పర్యాయశబ్దములను, వ్యుత్పన్న శబ్దములను విభజించిన తరువాత వాని యాధారముగ అంతిమ సూచికలు తయారుచేయబడినవి.

మొదటి 1,400 శబ్దములు పంపబడిన తరువాత 1,000 శబ్దములు హిందీ ఉపాధ్యాయులవద్దకు పంపబడినవి. ఈశబ్దముల సహాయముతో వైజ్ఞానికంగా పాఠ్యపుస్తకములను తయారుచేయుటలో వీనిఉపయోగమును గురించి తమ అభిప్రాయములను తెలుపవలసినదిగా వారిని కోరడమైనది. సూచికలకు అంతిమరూపము [illegible] ఉపాధ్యాయులు తమ అమూల్య [illegible] ఈ 1,400 శబ్దములను తయారుచేయుటలోని ఉద్దేశ్యము [illegible] అవసరమైన హిందీ జ్ఞానమును సంపాదించు [illegible] చేయుటయే గాని పాఠ్య పుస్తకములు వ్రాయువారికి [illegible], శ్రేష్ఠమైన పదజాలమును ఎన్నుకొనుటకు [illegible] సూచికలు తయారుచేయుటలోని ముఖ్యోద్దేశ్యము. [illegible] 1,400 శబ్దములు ప్రాథమిక శబ్దములుగా భావింపబడినను [illegible] గావించుట [illegible] ప్రారంభించుటలో [illegible] మనము [illegible] భావములను [illegible].

ప్రారంభిక శబ్దముల సూచికలతోపాటు పర్యాయ శబ్దముల, వ్యుత్పన్న శబ్దముల పట్టికలు కూడ తయారు చేయబడినవి. ప్రారంభిక శబ్దముల పట్టికతో గాక పర్యాయ శబ్దములు ఆధార శబ్దములుగల పట్టికలు ఇపుడు ద. భా. హిందీ ప్రచారసభలో [illegible] 10 సంవత్సరముల [illegible] సభలో ప్రారంభమైనది. గత 10, 12 సంవత్సరములనుండి ప్రామాణిక గ్రంథములను తయారుచేయుటలో సభ ఈ శబ్దావళినే ఉపయోగించుచున్నది. సభలోని ప్రచురణశాఖ [illegible]గా పుస్తకాలను తయారుచేయుటలో లగ్నమైయున్నది. ఈ స్కీము ప్రకారం సభా ప్రచురణలు 16 భాగములుగా విభజింపబడినవి. ఈ స్కీము పూర్తియగునప్పటికి ప్రతియొక్క భాగములోను 50 పుస్తకములు ఉండును. వీనిలో రీడర్లు, కథలు, కవితలు మరియు నవలలు

యొక్క [illegible], [illegible], అనువాదములు, వ్యాసములు, [illegible] విషయముల ప్రధాన సిద్ధాంతములు [illegible] ఉండును.

ఈ సూచి పరిశీలనకై [illegible] ముద్రింపబడినది. ఈ పట్టిక [illegible] చూడవచ్చును.



నా లో నే ను [39 వ పేజీ తరువాయి]

[illegible] అంత [illegible] ప్రతి[illegible] [illegible] [illegible].

[illegible] ప్రపంచం, [illegible] అన్నీ [illegible] ఉంటాయి. అన్ని [illegible] ఆ [illegible] కూడా బంధించివేస్తాను.



గేయత్రయం

— శ్రీ వెల్లూరి శ్రీనివాసమూర్తి

౧

నా తలంపు—

విశ్వప్రేమమయమైన
ఒక వల్లకీ తంత్రి యుచ్చైస్స్వరంబుగా
పలుకనిమ్మోయి నా స్వామి!

నా పలుకు—

విశ్వప్రాణి హితమైన
ఒక ప్రవాహంబులో నొక తరంగంబుగా
మలచిపోవోయి నా స్వామి!

నా చేత—

విశ్వానందకరమైన
ఒక నందనోద్యాన సురభి పుష్పంబుగా
వెలుగనిమ్మోయి నా స్వామి!

౨

అవతరించితి రావ
కాజ్ఞానువర్తి నై—
హర్మ్య సీమలనె యు
య్యాల నూగెదనందు
పూల పాన్పులమీద
పొరలియాడెదనందు

సర్వమీ లోకాన
సమకూరు ననుకొంటి
అవతరించితి తావ
కాజ్ఞానువర్తినై —

నవ్వువెన్నెల రేయి
నాకు స్వాగతమిచ్చె
పూవుదేనియ నేను
పోవుదారుల దారె
స్వర్గమీ లోకాన
సమకూరె ననుకొంటి
అనుభవించితి తావ
కాజ్ఞానువర్తినై —

మధుమాస పికము మా
మావితోపుల నిల్చి
మధురగీతిక రెన్నొ
మాపురేపుల వినిచె
అనుభవించితి తావ
కాజ్ఞానువర్తినై —

అంతరింతును తావ
కాజ్ఞానువర్తినై —
ప్రళయాభ్ర ఘోషంబు
పగిలించె కర్ణముల,
విలయోగ్ర తమసంబు
మెఱపించె నేత్రముల,

కాలరాకసి నాదు
ప్రాణి సెత్తుక గ్రక్కె.
అంతరించుతును తావ
కాజ్ఞానువర్తినై —
అవతరించితి తావ
కాజ్ఞానువర్తినై !

3

చాల చిన్నదిరా !
నా యిల్లు
చాల చిన్నదిరా !
నామీది ప్రేమతో
నా వాకిటను నిల్చి
నన్నుపిల్తువు గాని
ఆతిథ్య మెటు సేతురా
నా బ్రదుకు
అంతటికి నోచదయ్యెనురా.

కారు మబ్బులలోన
కటిక చీకటిలోన
నాస్వామి వగు నీవు
నా కొంటకు నేతేర

చిన్నిదివ్వెయు లేదురా
నీ రాక
చిత్తమున వెతగూర్చురా.

మిత్రమై నాతోడ
మెలగి ముచ్చటలాడ
అరుదెంతువేగాని
చిఱుచాపయును లేదురా
కూర్చుండ
శిథిల భూభాగంబురా.

కడుపులనిండుగ నీరు
గ్రమ్ముకొన నీ చెంత
పాటలే వినిపింతురా
నా బ్రదుకు
పాటతో పయనించురా.



* పుస్తక సమీక్ష * [౨౮వ పేజీ తరువాయి]

భవభూతి ఉత్తర రామచరితము లోని "అపిగ్రావా రోదితి. అపి దళతి వజ్రస్య హృదయం" అను శ్లోకము ఏ పద్యం జ్ఞప్తికి తెస్తున్నది.

స్తన కల్య పరీక్ష చేయువారికి 'క్రైర' (క్రుధ) వంటి ఏ వర్ణక్రమ దోషమో,

"ఒనరించిన ఘోర పాపకృత్యము—"

వంటి ఏ యతిభంగమో,

"నా మహాంధ్రోదయమ్మను నవ్య కృతిని
సురవర ప్రతాపరెడ్డి కిచ్చుకొనినాడ
దాని కీవు పీఠిక వ్రాసి దాన రెడ్డి
సుకృతి కది యొసంగుటను మెచ్చుకొనినావు"

వంటి ఛందోబద్ధములైన కేవలం వచనములవంటి నీరస రచనలో అక్కడక్కడ కన్పింపకపోవు. అయినను అత్యల్పములుగా ఉన్న అట్టి వెరసులు కవియొక్క శక్తిచేత ఈ కావ్యములో సంవృతములే అగుచున్నవి.

గౌ. డా. భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు తమ ప్రస్తావనలో పేర్కొన్నట్లు - "మహాంధ్రకవి శ్రీ దాశరథి కావ్యకన్యకను మహాంధ్ర రాజనీతిజ్ఞుడు శ్రీ బూరుగుల రామకృష్ణరావు గారికి అంకితం చేయడం ఎంతో సమంజసంగా ఉన్నది."

—'శ్రీనివాస'

నాటిక :

సంక్రాంతి

రచయిత :

కిష్టాపురం వి. నరసింహారావు

పాత్రల పరిచయం :

సూర్యం :	సింహాచలం కొడుకు
సింహాచలం :	ఒక ఆస్తిపరుడు
వీరేశలింగం :	సింహాచలం పొరుగింటివాడు
పార్వతీశం :	వీరేశలింగం కొడుకు
కామేశ్వరం :	వీరేశలింగం బంధువు
P.S.R.T. రావు :	పార్వతీశం స్నేహితుడు
పుల్లయ్య :	సింహాచలం నౌకరు
సుశీల :	వీరేశలింగం మేనకోడలు
యస్. ఐ.	
పోలీసు :	

1 వ రంగం

(వీరేశలింగం యింటిలోని వసారాభాగము. వీరేశలింగం, సింహాచలం, సూర్యంలు కూర్చొని ఉంటారు. పుల్లయ్య ఒకప్రక్కకు నిల్చొనివుంటాడు. లోపలినుండి పాట వినిపిస్తుంది.)

- పాట -

వచ్చిందీ.........సంక్రాంతి.........వచ్చిందీ

పసిడి వన్నె చేలపైన

పవళించగ పరుగులెత్తి ॥వచ్చిందీ॥

వీధి వీధి ఎటు జూచిన

వీరుల కథలే వినబడ

గగనసీమ లంటుకొనెడి

భోగిమంట లతిశయిల్ల ॥వచ్చిందీ॥

పెండ్లికాని పిల్లలంత
పేరంటాళ్ళను పిలచి
ఆటలతో పాటలతో
ఆనందము నొందుచుండ ॥వచ్చింది॥

గొబ్బెమ్మలు కొలువుతీరి
ముగ్గులతో ముచ్చటించ
గంగిరెద్దువాడు వచ్చి
గదమాయించుచు నుండ ॥వచ్చింది॥

(పాట పూర్తికాగానే సుశీల హారతిపళ్లెరముతో వచ్చి దేవతల, దేశనాయకుల ఫొటోలకు హారతి నిచ్చి పీకెశలింగం వద్ద నిల్చుంటుంది. అంతలో ఒక హరిదాసు వస్తాడు.)

హరిదాసు : జయ జయ వెంకటరమణా !
నిరుపమ కరుణా భరణా ॥జయ॥

సుశీల : వస్తాను వుండండి దాసుగారు. (లోపలికి వెళ్లుతుంది)

సింహాచలం : ఏం దాసుగారూ ! అక్షయపాత్ర బరువవుతుం దనుకుంటాను ?

హరిదాసు : ఇవ్వాళ సంక్రాంతి పండుగ కదండీ !

(సుశీల పళ్లెరములో బియ్యము తీసికొనివచ్చి హరిదాసు అక్షయపాత్రలో పోస్తుంది.)

హరిదాసు : "శీఘ్రమేవ కళ్యాణ సిద్ధిరస్తు" (వెళ్లిపోతాడు)

సూర్యం : యీ సంవత్సరము సంక్రాంతిపండుగ చాల బాగుంది బాబాయి.

పీకెశ : పండుగలదేముంది సూర్యం! డబ్బుంటేనే పండుగ. లేకపోతే ఎండగేగా?

పుల్లయ్య : అదేమిటండోయ్ ! పండుగ అందంగా వుండటానికి కారణం డబ్బు అంటారు ? అసలు మనింట్లో సంక్రాంతిపండుగ అందంగా వుండటానికి కారణం మన సుశీలమ్మ, సూర్యంబాబు కదండీ !

(సుశీల లోపలి కెడుతుంది)

సింహా : మా అందరికన్నా నీవే తొందరగా కనిపెట్టావ్ పుల్లయ్యా !

పుల్లయ్య : ఇందులో కనిపెట్టే ఘనవిషయం ఏముందిలెండి. చిన్నప్పటినుండి సుశీలమ్మ సంగతి నాకు తెలియనిది యేముంది. రెండు యిండ్లల్లో కూడ

యింకో ఆడమనిషి లేకుండా వంటపనులన్నీ చూచుకుంటుందా ?

(సూర్యం లోపలి కెడతాడు)

సింహా : కాదుమరి. సుశీల నిగ్రహశక్తి అంతా యింతానా ?

(P. S. R. T. రావు, పార్వతీశం వస్తారు.)

రావు : (వస్తూనే) **Exactly.** ఆమెకు ఆమెయే సాటి. వారి ఉపచారములకు, సన్మానములకు ఆనందపరవశుడనై ఒక్క ప్రైజు ప్రెజెంటు చేద్దామని...

పుల్లయ్య : ఓ...బయల్దేరాడయ్యా! దానవర్మకు. సిగరెట్లకు డబ్బులు లేవుగాని ప్రైజు లిస్తాడట; ప్రైజులు...

రావు : **Insult!** పిడెక్కడివాడురా! నా మాటకు యెప్పుడూ పానకంలో పుడకలాగ అడ్డు వస్తాడు.

సింహా : పదిమందిలో పరువుప్రతిష్ఠలు [illegible] పుల్లయ్య!

పార్వతీ : నౌకర్లకు మన మిస్టర్ [illegible] స్వాతంత్ర్యం కాకపోతే నా [illegible] మిస్టర్ రావు [illegible] ప్రఖ్యాతులకు అర్థం [illegible] లేక యింత మందిలో అగౌరవపరుస్తాడా ? పుల్లయ్యా ! అగౌరవంగా ప్రవర్తించావంటే..

పుల్లయ్య : చాలు చాల్లేవమ్మా ! బయలుదేరావు ఘనురాలు...(లోపలికి వెడతాడు)

వీరేశ : ఒకేప్ ! పార్వతీశం, [illegible] ? [illegible] లేనా?

పార్వతీ : [illegible] ? [illegible] రాని మాట లంటు [illegible] మండారు. అంతేగాదు నాన్నగారు !

వీరేశ : ఏమన్నాడు ? మీ మిస్టర్ ప్రవర్తనను బట్టబయలు చేశాడు. అంతేనా ? ఉన్నది ఉన్నట్లు మాట్లాడితే ప్రతిష్ఠకు [illegible] ?

పార్వతీ : నాన్నా ఉండండి మీ కసబ్ద్యము.

వీరేశ : పనిపాట లేకుండా షోకిలాగా తిరిగేవాడిని చూస్తే ఎవడు [illegible] ఉంటాడ్.

సింహా : వాళ్ళకథ మనకు క్రొత్తకాదుగదా. పెద్దవాడివి నువ్వన్నా పూరుకోకపోతే యెలా ?

వీరేశ : మీ సూర్యం యిలా తిరిగితే మనిషిమాత్రం పూరుకుంటావా ! చెప్పు.

రావు : పదవోయ్. పార్వతీశం ! మన మిక్కడ నిలవలేము.

పార్వతీ : అగండా ! టీ నీళ్ళు నోటిలో పోసుకొని చెప్పకుండా వెళ్ళిపోదాం.

(సూర్యం, సుశీల కాఫీ తీసుకొస్తారు. సుశీల సూర్యంనుండి కప్పు అందు కొని అందరికీ తేతికిచ్చి P S. R. T. రాపుసు మాత్రము టేబిల్ మీద పెడుతుంది.)

రావు : ... గిరితో నాకూ ఒకకప్పు అందిస్తే...

పార్వతీ : ఛస్... గొడవచెయ్యక చప్పున తాగేసెయ్యి.

(అందరూ త్రాగుతుంటారు. ఈ వృద్ధరి సంభాషణకు అంతా ఒక్కసారి నవ్వుతారు. తొందరగా త్రాగి P. S. R. T. రావు, పార్వతీశంలు లేచి వెళ్ళు తుంటారు. పుల్లయ్య వారికి యెదురుపడి వెనక్కు తిరిగిచూచి ముసి ముసి నవ్వులు నవ్వుతూ వస్తాడు.)

వీరేశ : వీ వృద్ధరూచేసే అల్లరులకు అంతులేకుండా వుందన్నయ్యా!

సింహా : పంచేస్తున్నా రేమిటి ?

వీరేశ : పట్నం వెళ్లినప్పుడు జేబులో డబ్బులు లేనిస్థితిలో జేబుదొంగలుగా తయారు కావడం, ప్రొద్దుపోక ఎవడితో నైనా పేచీ పెట్టుకొని వాడ్ని తన్నడమో, లేక వీళ్ళే తన్నులుతినడమో జరుగుతుంది. అదీగాక వీళ్లుచేసే పనులు మైనవని పూళ్ళో అమాయకంగా అగుపించే ఆడవాళ్లపై నిందలు చెప్పి వాళ్ల సంసారాలను పాడుచేయడం, ఇది వీళ్ళుచేసే ఘనమైనకార్యం.

పుల్లయ్య : ఇట్లాంటి పనులు చేసే వాళ్ళు ఎక్కువ కాలం నిలవరు లెండి.

సూర్యం : నిలవ కేంచేస్తారు పుల్లయ్యా! ఇట్లాంటి లోకి నేరాలను, మనలో తిరుగుతూ, మేడిపండు లాగా పైకి కనిపిస్తే వాళ్ళకు పోయేమీ నిస్తూ, ఆ నిందను యింకొకరిపై వేసి వారిని అవమానించాలని కేవలముని పొంచ్చరించేవారు యెంతమంది లేరు మనలో?

పుల్లయ్య : ఉన్నారు బాబూ ఉన్నారు! రోజులు మారాయన్న సంగతి వారు తెలుసుకోలే దనుకుంటాను.

సుశీల : అమాయకంగా అగుపించే ఆడవాళ్ళమీద అపనిందలు వేస్తూ, గ్రామా లలో ద్వేషాలు పెంచేవారికి బుద్ధిచెప్పే రోజులు కొద్దిలోనే వున్నై పుల్లయ్యా!

సింహాచలం : భలే! సంక్రాంతి పండగనాడు మాలాంటివాళ్ళు నవ్వం వచ్చి పోయేలా మాట్లాడుతున్నారే. ఎలాగైనా యిప్పటివాళ్ళు సామా న్యులు కారు వీరేశలింగం!

వీరేశ : సామాన్యులా మరి! మాటల్లోనే బుద్ధి వచ్చేలా చేస్తారు.

సూర్యం : అవును బాబాయి ! మాటలతో రాకపోయిన అవుడు చేతలతో వస్తుంది.

పుల్లయ్య : (నవ్వుగా) ఏం సూర్యంబాబూ ! యీ పండుగరోజే తమ వివాహాన్ని గురించి వినాలనిపుంది. ఏమంటారు బాబూ !

సూర్యం : నన్నడుగుతా వేం ? ఆ సంగతి సుశీలనే అడుగు.

సుశీల : (సిగ్గుతో) ఛో, సూర్యం ! యెప్పుడూ యెగతాళేనా ?

పుల్లయ్య : సుశీలమ్మకు సిగ్గేస్తుంది కాబోలు. వీరేశలింగంగారూ మీ రైనా...

వీరేశ : నన్నేం చెప్పమంటావు పుల్లయ్యా ! మనందరిలో పెద్దవాడు సింహాచలమన్నయ్య. భగవంతుడు వారి నోట యేది పలికిస్తే అది అవుతుంది. పెళ్ళికి విషయమై వారే మాట్లాడాలని నా కోరిక.

సింహా : (కోపముతో) పుల్లయ్యా ! యింటికి పద. (అంటూ కోపముతో లేచి వెళ్ళిపోతాడు. పుల్లయ్య తలవంచుకొని సింహాచలం వెనకాలే వెడతాడు. అంతా ఒకరి మొఖం ఒకరు చూచుకుంటారు)

వీరేశ : పెళ్ళి విషయము యెత్తగానే సింహాచల మన్నయ్య అంత కోపముతో వెళ్ళిపోయాడెందుకో ?

సూర్యం : ఏముందేవిటి ? యిష్టంలేక. సుశీలను పెళ్ళిచేసుకోవడం యిష్టంలేక.

వీరేశ : ఏది యెలా అవుతుందో అలా జరిగితీరుతుంది. మన చేతుల్లో యేముంది సూర్యం! అమ్మా, సుశీలా ! సింహాచలమన్నయ్య పండుగనాడు భోజనము చేయకుండానే వెళ్ళిపోయినాడు. సూర్యానికి యిక్కడే భోజనం యేర్పాట్లు చేయమ్మా ! నే నిప్పుడే బజారు వెళ్ళొస్తాను. (అంటూ లేచిపోతాడు.)

సూర్యం : సుశీలా ! అలా మౌనంగా కూర్చున్నావెందుకు ?

సుశీల : పెదమామయ్య అలా కోపంగా వెళ్ళాడేమిటాయని ఆలోచిస్తావున్నా.

సూర్యం : ఇంతమాత్రానికే అంత పెద్ద ఆలోచన ? నిన్ను నాకు యిచ్చి పెళ్ళి చేస్తే కిరీటాలు వస్తాయనా ? కానుకలు రాల్తాయా ? కట్నం యిచ్చే పెళ్ళైతే కష్టంలేకుండా మాట్లాడేవాడు.

సుశీల : ఇతర సంబంధము వెదకి నీకు పెళ్ళిచేస్తాడేమో సూర్యం !

సూర్యం : చేయనీ, చేసుకుంటాను. ఏం ! వద్దంటావా ?

సుశీల : (విరాళగా) ఆ ! నిజంగానా సూర్యం !

సూర్యం : పిచ్చిదానా ! చిన్ననాటినుండి ఇరుగు పొరుగున పెరిగి ఒకరి మనస్సు నొకరు అర్థంచేసుకొని, యీనాడు నిన్ను కాదని యితర సంబంధాన్ని ఒప్పుకుంటావా ?

సుశీల: (సంతోషంగా) నిజంగానా సూర్యం!

సూర్యం: (దగ్గరకు వచ్చి) అవును సుశీలా! నేను డబ్బును ఆశించేవాడిని కాదని నీ కిదివరకే తెలుసు. మన దాంపత్యము సుఖంగా వుండడమే నా ఆశయం.

సుశీల: సూర్యం!

సూర్యం: పోనీలే గాని, యివ్వాళ్ల సంక్రాంతి పండుగ. నీకు మంచి బహుమతి యివ్వాలనివుంది. (హాస్యధోరణిలో) స్వీకరింతువా ప్రియసఖీ!

సుశీల: (హాస్య ధోరణిలో) ఏమి బహుమానము ప్రియసఖా!

సూర్యం: ప్రే.....మ బహుమానము.

సుశీల: అబ్బ! (నవ్వుతూ) నేను వెళ్ళుతున్నా సూర్యం (అంటూ వెళ్ళబోతుంది)

సూర్యం: (ఆపుచేసి) ఆగు సుశీలా! యీ దేవతల ముందు మనలను, మన ప్రేమను యెల్లప్పుడూ యిలాగే హాయిగా వుండాలని కోరుకుందాము. (అని చేయిబట్టుకుని సుశీలను ఫోటోలముందు నిలువబెడతాడు.)

సుశీల: ఏమిటిదంతా సూర్యం!

సూర్యం: ఇవ్వాళ్ళ సంక్రాంతి పండుగ. యీనాడు కోరిన కోర్కెలన్నీ తప్పకుండా సఫలమౌతాయి. చీకటిదినాలు పోయి వెలుగుదినాలు వస్తాయి.

సుశీల: అవును సూర్యం! యీ శుభపర్వాన్ని ప్రత్యేకంగా చూచుకుంటాము.

సూర్యం: ఊఁ...యీ విధంగా కోరుదాం (నమస్కరించుచూ) ఓ! సూర్యభగవానుడ

సుశీల: ఓ! సూర్యభగవానుడా!

సూర్యం: మే మిద్దరము ఒకరిమనస్సు నొకరు అర్థము చేసుకున్నాము.

సుశీల: మే మిద్దరము ఒకరిమనస్సు నొకరు అర్థము చేసుకున్నాము.

సూర్యం: మా ప్రేమనౌకను కాపాడుచూ,

సుశీల: మా ప్రేమనౌకను కాపాడుతూ,

సూర్యం: నీ కరుణ కిరణాలను మా యిరువురిపై వెదజల్లగలవని ప్రార్థిస్తూ వున్నాము.

సుశీల: నీ కరుణ కిరణాలను మా యిరువురిపై వెదజల్లగలవని ప్రార్థిస్తూ వున్నాము.

(చేతులు కలుపుకొని సంతోషంగా యిద్దరూ వెళ్తారు.)

తెర

(శేషం.)

పుస్తక సమీక్ష :

మహాబోధి

కవి : **శ్రీ దాశరథి**

ప్రచురణ : **తెలంగాణా రచయితల సంఘం**, హైదరాబాదు.

1/8 క్రౌన్‌లో 64 పుటలు   వెల : రూపాయి

తిరుపతి వేంకట కవుల శకంలో తెలుగు కవిత్వం ప్రజాసామాన్యానికి అత్యంత స హితంగా వచ్చింది. ఉత్తరాయికూడా పద్యాంలో వ్రాసికొనే ఉంతటి ఉత్సాహం అన్నివర్గ ప్రజలలోను అనాడు వెల్లివిరిసింది. అటు తరువాత తిరుపతి వేంకట కవులకంటె కూ ప్రతిభావంతులైన కవులు వయిపుర ఉద్భవించినా, తెలుగు కవిత్వం చిత్రంగా నానాటికీ ప్ర హృదయానికి దూరం అవుతూ వచ్చింది. ప్రజా హృదయాలలో 'కావ్యం' అధిష్ఠించి గౌరవ పీఠాన్ని క్రమంగా 'కథానిక', 'నవల', 'నాటిక' మొదలైన ఇతర సాహితీ రూపా లాగి వేసుకొన్నవి. దీనికి ప్రధాన హేతువులు : 1. నవ్య కవిత్వంలోని భాషాకాఠిన్య 2. సర్వజన సాధారణములైన రతి, శోక, హాసాదులనుగాక అతీయములైన విలక్షణ భావాలను కవులు ప్రతిపాదించబూనుట. 3. ఛందస్సులలోను, కవి సమయాదులలో ప్రాచీన సంప్రదాయ బంధువును పూర్తిగా వదలి విజాతీయ సంప్రదాయాలను దిగుమ చేయుట.

భారత స్వాతంత్ర్య ప్రాప్తి అనంతరం తెలుగు కవితారంగంలో తిరిగి ఒక మ హోద్యమం బయలుదేరే సూచనలు కనిపిస్తున్నవి. విజాతీయ సాహిత్య సంస్కృతుల సంపర్క ఫలితంగా మనకు సంక్రమించిన నూతన భావాలను, విధానాలను మన సాంప్రదాయిక వ్యవస్థతో సమన్వయపరచే ఉద్యమం అది. ఇంకా స్పష్టాకృతి పొందని ఈ ఉద్యమానికి నాయకత్వ వహిస్తున్న యువకవులలో శ్రీ దాశరథి ప్రముఖులు. "మహాబోధి" కృత్యాదిలో "అధునాతన ప్రాక్తన, దేశి, మార్గ సుశ్రీకత పొందుకొన్న కవిశేఖరుడ"నని ఇతడు చెప్పుకున్నారు.

'మహాబోధి' సుమారు 200 పద్యాలలో గ్రథితమైన ఒక ఖండకావ్యం. ఒకే ఖం కావ్య మనుటకంటె 1. నాగార్జున కొండ, 2. బుద్ధుడు, 3. మహాపద్మ జాతకము, 4. చాంపేయ జాతకము, 5. చదంత జాతకము అనే అయిదు ప్రత్యేక ఖండకృతుల సంకలనం అం మరింత యథార్థవాది నవుతాను.

మొదటి ఖండకృతిలో బుద్ధుని మహత్త్వము, నాగార్జున కొండలోని బౌద్ధ గాథాప్ర తీకములయిన ఆంధ్రశిల్పాల ప్రాశస్త్యము వర్ణింపబడినది.

మహా ప్రస్థానానికి ముందు 'కాంతా సమాజమ్ము నడుమ' క్రీడోద్యానంలో ఆసీనుడై ఉన్న గౌతముని, ఆయన బుద్ధత్వం పొందిన సన్నివేశమును, భవిష్యత్తును సూచించుచు బుద్ధుని మనఃఫలకమందు స్ఫురించిన అయిదు స్వప్నాలను, 'మదనుడు చేవల తెంపు నటించ చిన్ని కొమరితల్ ప్రాపై నిలువగ' బుద్ధునిపై దాడిచేసి ఓడిపోవుటను రెండవభాగం ప్రతిపాదిస్తున్నది.

మూడవ దానిలో- వారణాసి రాజు బ్రహ్మదత్తునకు 'మహాపద్మ' నామక పుత్రుడై బుద్ధుడు జన్మించుట. సారంగధర కథలోవలె సవతి తల్లి అన్యాయముగా నింద మోపగా, తండ్రి "పర్వతము నుండి క్రిందికి పడగ ద్రోయు" మని శిక్ష విధించుట. నాగులచే రక్షితుడై "హిమాద్రి తటానకు జని మునివృత్తి నందుట". ఆ వార్తనెరిగి తండ్రి పశ్చాత్తప్తుడై వచ్చి, రాజ్యమేలుకొన రమ్మని బ్రతిమాలుట, మహాపద్ముడు నిరాకరింపగా ఆ రాజు తన భార్యకు పుత్రునకు విధించిన దండనమునే విధించుట- అను ఇతివృత్తముగల మహాపద్మ జాతక కథ కథితమైనది.

నాలుగవ దానిలో - చాంపేయు డను నాగరాజుగా బుద్ధుని జననము, 'సుమన' అను నాగకన్యకతో అతని వివాహము, 'ఒక్కనాడొక హృదయములేనట్టి బాప' డా నాగరాజును బట్టుకొని, బుట్టలో పెట్టి దర్బారులలో ప్రదర్శిస్తూ, దేశదేశాలు త్రిప్పుట, తుదకు కాశీరాజు ఆస్థానంలో పామునాడిస్తూ ఉండగా 'సుమన' వచ్చి, తన భర్తను తన కిప్పింపుమని రాజును వేడుట, చాంపేయుని శాంతవృత్తి నందరూ ప్రశంసించుట అను జాతకకథ నిబద్ధమైనది.

అయిదవదానిలో— 'ఛదంతు'డను ఒక వెల్లేనుగుగా బుద్ధుని జననము, 'కూల సుభద్ర', 'మహా సుభద్ర' అను కరిణుల నతడు వివాహమగుట, భర్తపై అలిగి బాలసుభద్ర బావిలో దూకి చనిపోవుట, పిమ్మట మగధరాజ పుత్రియై జన్మించి, ఛదంతునిపై కసిదీర్చుకొనగోరి, అతని దంతములను కోయించి తెప్పించుట, తుదకు తన చేతకు తానే సిగ్గుపడి, "దుఃఖవహ్ని తగులంబెట్టగ" తనువు విడచుట - అను ఛదంత జాతకకథ వర్ణితమైనది.

వెనుకటి ఛందస్సులనే స్వీకరించుట, షష్ఠ్యంతాలతో యథావిధిగా కృతి నర్పించుట మొదలగునవి ఈ కవికిగల ప్రాచీన సంప్రదాయానురక్తికి నిదర్శనములు.

'కాల మెరుగరాదు సౌఖ్యమ్ములందు'

"ఆడవారి మనస్సులం దుండు ప్రేమ
పుట్టుటకు గిట్టుటకు ప్రొద్దుపట్టదెంతొ!"

"అంతర్ముఖుడై యుండెడి
శాంతమనస్కునకు నేల సంతాపములు
భ్రాంతులు?"

ఇట్టి అర్థాంతర న్యాసములను బహుళముగా వాయుటలోను,

"శపుడు కోపింప దేహాన చిచ్చురగెను
బుద్ధుడు హసింప నాత్మయే బుగ్గియయ్యె!"

"ప్రళయకాల రుద్రుడాతి యుద్ధమ్మున
తాండవించె బిడ్డదాని తండ్రి"

వంటి పమీచీన వర్ణనలలోను గూడ ఈ కవి సాంప్రదాయికత వ్యక్తమగుచున్నది.

ఇట్లే - వివిధ సన్నివేశాలను ప్రత్యేక ఖండకావ్యములుగా నిర్వహించు శిల్పములోను, వ్యాకరణ విరుద్ధ ప్రయోగములు చేయుటకు జంకక, జీవద్భాష వ్రాయవలెనను ప్రయత్నము లోను, బుద్ధగాథను ఇతివృత్తముగా స్వీకరించుటలోను, వృత్తములనుగాక గీతము, ఆట

వెండి, సీసము, కంచము ఎక్కువగా వాడుటలోను ఈ కవిగారి నవీన భావాభివేశము వ్యక్త మగుచున్నది. ఈయన చేసిన కొన్ని నవీన కల్పనలు చమత్కారకములుగా నున్నవి. మచ్చునకు -

" ఇట్లు శత సహస్ర శరత్తు లేగ, కాల
ధామ కిరణమ్ము ధాటికి బ్రాలిపడ్డి
మంచు బిందువువలె త్రుటిమాత్రమందు"

" బుద్ధుని స్మరించు వారల
బుద్ధికి వృద్ధత్వ మంటబోదు...."

" ఒకతె స్వామిని చుంబించునో యనంగ
పెదవులను చక్రమద్దుం బెట్టినచ్చు"

" వజ్రధార కన్న వాగ్ధార నిశితంబు
పూవుకన్న రమణి మోవి వాడి
క్రోధవహ్ని కన్న రుచిరహాసము వేడి
కాంతి జయకరమ్ము క్రాంతికన్న"

ప్రజా సామాన్యమునకు అస్వాదనీయమైన శైలిలో, ప్రసన్నమైన భాషలో, పరిణత బుద్ధులైనవారికే తప్ప గమ్యములుకాని సంకీర్ణములయిన కల్పనలు లేకుండా కావ్యం అద్యంతం సరళంగా నడచినది. ముఖ్యంగా కథాకథన కౌశలం ఈ కావ్యంలో ప్రకాశింపబడినది.

" ఇట్టు లా వారకాంతను గిట్టుటయును
అటు మగధరాజ పుత్రి పుట్టుటయు జరిగె"

" ఏలికయు ప్రాకులాడెడు
చేత పడిన పొల్లు నాకు చెప్పుండరుమే
చేలము జల్లము నాకొక్క
పాత బ్రతుకుగాథ చెప్పవలసిన యపుడున్"

ఇట్టి ఒడుపుతో పాఠకుని కుతూహలము నడుగడుగున పోషించుచు కథ నడచినది. కాని, మహాసత్వ జాతక కథను బుద్ధునినోట చెప్పించినట్లే, కవి చాంపేయ, షడ్దంత జాతక కథలను కూడా తన మాటలలో కాక, బుద్ధునినోటనే చెప్పిస్తే, మరింత రసవంతంగా ఉండేది. ఈ కావ్యములోని రసప్రదర్శనకు ఒక ఉదాహరణము. చూడుడు-

షడ్దంత బోధిసత్త్వుడు చేతులార తన దంతములను కోసి వేటగానికర్పించి, శాంతముగా అసువులు విడిచిన కరుణ రసప్రధానమైన సన్నివేశములోని దీ పద్యం :

" చెక్కెర్చె దుఃఖభరమున
గన్నీర్చెను గుడ్లుదెర్చె కాననమే యా
రక్తాతి నేమి కోరక
పోల్లాయెను జూచి సింహములు వెంటింబెట్"

[[illegible] 17 వ పేజీలో]

హైదరాబాదు హిందీ ప్రచార సంఘము

327 రెసిడెన్సీరోడ్డు, హైదరాబాదు

పుస్తక విక్రయశాలలో లభించు తెలుగు పుస్తకములు

తెలుగు భాషాసమితి వారివి :

తెలుగు విజ్ఞాన సర్వస్వము (చరిత్ర-రాజనీతి)	25-0-0
,, (భౌతిక రసాయన శాస్త్రములు)	25-0-0

శ్రీ దాశరథి రచనలు :

అగ్నిధార ...	1-8-0
రుద్రవీణ	1-0-0

శ్రీ సి. నారాయణరెడ్డి రచనలు

జలపాతం	1-0-0
విశ్వగీతి ..	0-6-0
అజంతా సుందరి	0-8-0
నారాయణరెడ్డి గేయాలు (ప్రచురణ, డిసెంబరు '55)	1-4-0

శ్రీ [illegible] రచనలు

[illegible] (తె. [illegible] నవల)	1-6-0
[illegible] (తె. [illegible] నాటకము)	1-4-0
[illegible] (,,)	1-0-0
గాంధీ-మార్క్సు (కిషోరీలాల్ మశ్రువాలా)	1-8-0
[illegible] .	0-12-0

శ్రీ వట్టికోట ఆళ్వారుస్వామి రచనలు

ప్రజల మనిషి (నవల)	2-8-0

సోమంచి యజ్ఞన్నశాస్త్రి రచనలు

పెళ్ళిముచ్చట్లు నాటకము	1- 8-0

[illegible] ప్రచురణలు

గాంధీమహాత్ముడు .	1- 4-0
[illegible] నవల	2- 8-0
సింహపురిరాణి ,,	1- 4-0

వెలది, సీసము, కందము ఎక్కువగా వాడుటలోను ఈ కవిగారి నవీన భావావివేకము వ్యక్త మగుచున్నది. ఈయన చేసిన కొన్ని నవీన కల్పనలు చమత్కారకములుగా నున్నవి. మచ్చునకు -

" ఇట్లు శత సహస్ర శరత్తు లేగ, బాల
భాను కిరణమ్ము దాటికి బ్రాలినట్టి
మంచు బిందువువలె త్రుటిమాత్రమందు"
" బుద్ధుని స్మరించు వారల
బుద్ధికి వృద్ధత్వ మంటబోదు....
" ఒకతె స్వామిని చుంబింతునో యనంగ
పెదవులను చక్రమట్టుల పెట్టివచ్చు"
" వజ్రధార కన్న వాగ్ధార నిశితంబు
తూపుకన్న రమణి చూపు వాడి
క్రోధవహ్ని కన్న రుధిరపిపాసము వేడి
కాంతి జయకరమ్ము క్రాంతికన్న"

ప్రజా సామాన్యమునకు అస్వాద్యమైన శైలిలో, ప్రసన్నమైన భాషలో, పరిణత బుద్ధులైనవారికే తప్ప గమ్యములుకాని సంకీర్ణములయిన కల్పనలు లేకుండా కావ్యం అత్యంతం సరళంగా నడచినది. ముఖ్యంగా కథాకథన కౌశలం ఈ కావ్యంలో ప్రకటింపబడిఉన్నది.


" ఇట్టులా వారణాంగన గిట్టుటయును
అటు మగధరాజ పుత్రి పుట్టుటయు జరిగె"
" ఏలికయి ప్రాకులాడుట
చేత వదిన పొట్లు నాకు చెప్పండరమే
చేటిమ జల్లమ వొక్కొక
పాత బ్రతుకుగాథ చెప్పవలసిన యపుడున్"

ఇట్టి ఒడుదుడుకులతో పాఠకుని ఉత్సాహము నడుగడుగున పోషించుచు కథ నడచినది. కాని, మహాపద్మ జాతక కథను బుద్ధునినోట చెప్పించినట్లే, కవి చాంపేయ, ఛదంత జాతక కథలను కూడా తన మాటలలో కాక, బుద్ధునినోటనే చెప్పిస్తే, మరింత రసవంతంగా ఉండేది. ఈ కావ్యములోని రసప్రధనకు ఒక ఉదాహరణము, చూడుడు.

ఛదంత బోధిసత్త్వుడు వేటకుల తన దంతములను కోసి వేటకాని కర్పించి, కాంత ముగా అసువులు విడిచిన కరుణ రసప్రధానమైన సన్నివేశములోని ఈ పద్యం :

" వెక్కివెక్కి దుఃఖభరమున
గద్గదమ్మున గుట్టలేక్కి కానవమే
కట్టావె నేమి కోరక
పోట్లాటల మాని పింతూములు [illegible]"

[[illegible]]



Edited, Printed and Published by V. Anjaneya Sharma, 327 Residency Road, Hyderabad-Dn. & Printed at Ajanta Printers, Mahakali St., Secunderabad.